

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

రాయలసీమ ఆశాజ్యోతి ఎన్టీఆర్. రాయలసీమలో ప్రాజెక్టులు కట్టింది టీడీపీనే. గండికోటకు నీళ్లు తెచ్చిన ఘనత టీడీపీది. బనకచర్లతో రాయలసీమకు గోదావరి నీళ్లివ్వాలన్నది నా జీవితాశయం. నేను ఎంతో కష్టపడి ప్రాజెక్టులు నిర్మిస్తే.. వాటిని నాశనం చేస్తున్నారు. పులివెందులలో రైతే రాజు కావాలి. వ్యవసాయానికి జగన్ ప్రభుత్వం రద్దు చేసిన అన్ని సబ్సిడీలు పునరుద్ధరిస్తా. - చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2299.6 కి.మీ.**

2-8-2023 నడిచిన దూరం: **16.1 కి.మీ.**

# సీమ సాగునీటి ప్రాజెక్టులకు గండ్లు కొట్టిన ద్రోహి జగన్

## గండికోట ప్రాజెక్టును సందర్శించిన చంద్రబాబు

- గండికోట ప్రాజెక్టుల నిర్వాసితులకు పరిహారం చెల్లించలేని ప్రభుత్వ దుస్థితి
- 300 మంది అనర్హులకు పరిహారం ఇచ్చి దోపిడి



'రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి'లో భాగంగా తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు బుధవారం గండికోట ప్రాజెక్టులను సందర్శించి ముఖ్యమంత్రి సొంత కడప జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు జగన్‌రెడ్డి గండ్లు కొట్టి ఆ ప్రాంత ప్రజలకు అన్యాయం చేసిన వైఖరిని ఎండగట్టారు.

ప్రాజెక్టుల సందర్శన అనంతరం విలేఖరులకు ప్రాజెక్టుల వారీగా వివరణాత్మక ప్రజెంటేషన్ చేస్తూ సీమకు ఎవరు మంచి చేశారో, ఎవరివల్ల సీమ నష్టపోతోందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. గండికోట రిజర్వాయర్ దుస్థితి చూశాక, భవిష్యత్‌లో జరగబోయే నష్టంపై ప్రజలు ఇప్పుడున్న పాలకులపై యుద్ధమే చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. కడప జిల్లాకు పెద్ద అసెట్ అయిన గండికోటను అమెరికాలోని గ్రాండ్ కేనన్‌ను పోలి ఉండే ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చేలా టీడీపీ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తే జగన్‌రెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి ఎవరి హయాంలో ప్రారంభమయ్యాయో ప్రజలు తెలుసుకోవాలని కృష్ణదేవరాయల తర్వాత నీటిని అందించి రాయలసీమను ఆదుకుంది తెలుగుదేశం ప్రభుత్వమేనని చంద్రబాబు స్పష్టం చేశారు. గోదావరి నీటిని పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు తరలించి, శ్రీశైలంలోని 120 టీఎంసీల మిగులు నీటిని రాయలసీమకు తరలించామని, నల్లమల అడవుల్లో 30 కిలోమీటర్లు టన్నెల్ తవ్వితే 280 టీఎంసీల గోదావరి నీరునేరుగా బనకచర్లకు తీసుకురావచ్చని ఆయన వివరించారు.

రాయలసీమకు నీళ్లు అందితే, ఈ ప్రాంతాన్ని దేశంలో మరే ప్రాంతమూ అధిగమించలేదని, మాట్లాడితే నా రాయలసీమ అనే జగన్‌రెడ్డి పైకి కథలు చెబుతారు.. చేసేవన్నీ తప్పుడు పనులే అని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల నిర్మాణానికి ఐదేళ్లలో రూ.12,441 కోట్లు ఖర్చుపెడితే, ఈ ప్రభుత్వం నాలుగేళ్లలో రూ.2011కోట్లు ఖర్చు పెట్టింది. దీనికి ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. నేను ప్రాజెక్టుల గురించి మాట్లాడుతుంటే,

- మిగతా 4వ పేజీలో...

మీ ఓటే మీ ఆయుధం...

## మీ పిల్లల భవిత కోసం జాగ్రత్తగా వాడండి: చంద్రబాబు



జమ్మలమడుగు: ప్రజల చేతుల్లో ఓటు బలమైన ఆయుధమని.. దాన్ని అత్యంత జాగ్రత్తగా వినియోగించాలని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రజలకు బుధవారం విజ్ఞప్తి చేశారు. రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా గండికోట ప్రాజెక్టుకు వెళ్లే దారిలో జమ్మలమడుగులో తమకు మద్దతుగా భారీ సంఖ్యలో వచ్చిన ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు క్లుప్తంగా ప్రసంగించారు.

- మిగతా 3లో...

## ఇసుకపై జగన్ దోపిడీ

# రూ.5,400 కోట్లు!

- వరదబాధితుల ఉసురు పోసుకుంటున్న సైకో
- పునరావాస కేంద్రాల్లో పాచిపోయిన అన్నం
- కరెంటు బిల్లు పట్టుకుంటేనే జనానికి షాక్
- మోటార్లకు మీటర్లు పెడితే పగులగొట్టండి
- కబ్జాలరాయుడుగా మారిన ఎమ్మెల్యే బొల్లా
- యాత్రను అడ్డుకుంటే వైకాపాకి అంతిమయాత్రే!
- వినుకొండ బహిరంగసభలో యువనేత లోకేష్



5


**లోపలి పేజీల్లో..**



జగన్‌రెడ్డి అవినీతి, అరాచక పాలనను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళదాం

వివరాలు 3వ పేజీలో..

పెద్ది రెడ్డి దోపిడి.. జగన్‌రెడ్డికి తెలియదా? - జీవీ రెడ్డి

వివరాలు 7వ పేజీలో..

లోక్‌సభకు రాని స్పీకర్

వివరాలు 13వ పేజీలో..


## ఉత్తరాంధ్ర రూపు మారుతోందట!

# నిజమే... జగన్ దెబ్బకు విలవిలలాడుతోంది!

- విశాఖలో రూ.2,200 కోట్ల పెట్టుబడి పెడతామన్న లులూను తరిమేశారు
- రూ.70వేల కోట్ల పెట్టుబడి పెడతామని అదానీ అంటే అంతొద్దని భారీగా కుదించారు
- ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, బ్లాక్ చైన్ టెక్నాలజీస్‌ని తరిమేశారు
- రుషికొండకు బోడిగుండు కొట్టారు
- భోగాపురం ఎయిర్ పోర్టు అతీగతీ లేదు
- అయినా.. రానున్న రోజుల్లో విశాఖ, ఉత్తరాంధ్ర రూపురేఖలు మారుతాయంటున్న జగన్!

3



# అమరావతి నినాదాలతో దద్దరిల్లిన పులివెందుల

- టీడీపీ అధినేత సభకు ఇసుకేస్తే రాలనంతగా జనం
- ఈ సభను చూసైనా తాడేపల్లి నేతలో మార్పు రావాలని చంద్రబాబు ఎత్తిపొడుపు
- పులివెందులలో పసుపు జెండా ఎగరాలని పిలుపు

4



చైతన్యరథం

## జగన్‌రెడ్డి అవినీతి, అరాచక పాలనను
# సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకెళదాం

- టీడీపీ రీసెర్చ్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ నిర్ణయం
- యనమల ఆధ్వర్యంలో సమావేశం



అమరావతి: రాష్ట్రంలో జగన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం సాగిస్తున్న అవినీతి, అరాచక పాలనను, అన్ని రంగాల్లో వైఫల్యం చెందిన తీరును సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని టీడీపీ రీసెర్చ్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ నిర్ణయించింది. తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో రీసెర్చ్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ తొలిసారి భేటీ అయ్యింది. గుంటూరు జిల్లా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ సమావేశంలో కీలకమైన అంశాలపై చర్చించారు. జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనతో పాటు నాలుగేళ్లుగా రాష్ట్రంలో అవినీతి తప్పా అభివృద్ధి లేదు అన్న అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడం, పోలవరం నిర్వీర్యం, అమరావతి నాశనం వంటి అంశాలను ప్రజలకు వివరించాలి. వాటితో పాటు యువతకు ఉపాధి కరువు, రైతులకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం,విద్యుత్,ఆర్టీసీ ఛార్జీల పెంపు, ధరల మోత, మహిళలకు రక్షణ లేకపోవటం లాంటి అంశాలపై ప్రజల్లో విస్తృతంగా చర్చ జరిగేలా కార్యాచరణ రూపకల్పనపై చర్చించారు. నాలుగేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయి వరకూ తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కలిగించాలని రీసెర్చ్ అండ్ కమ్యూనికేషన్ సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో కమిటీ సభ్యులు గురజాల మాల్యాద్రి, వేపాడ చిరంజీవి రావు, జీవీరెడ్డి, ఎన్ విజయ్‌కుమార్, వీరంకి వెంకట గురుమూర్తి, అంకయ్య చౌదరి, గాజుల ఆదెన్న, తోపూరి గంగాధర్, టీ రామాంజనేయులు పాల్గొన్నారు.

## మీ ఓటే మీ ఆయుధం... మీ పిల్లల భవిత కోసం జాగ్రత్తగా వాడండి: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

"జమ్మలమడుగులో ఒక్క ఎకరానికైనా నీరిచ్చారా?.. ఒక్క ప్రాజెక్టైనా తెచ్చారా? ఒక్క చిన్న పనైనా పూర్తి చేశారా?" అని ప్రశ్నించారు. తాను కూడా రాయలసీమలోనే పుట్టానని.. రాయలసీమను రతనాల సీమగా చేసే బాధ్యత తనకుందని.. రైతులకు పూర్తి అండగా ఉంటానని చంద్రబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు, అన్యాయాలను ప్రజలు నిశితంగా పరిశీలించి రానున్న ఎన్నికల్లో తగు విధంగా వ్యవహరించాలని సూచించారు. 'మీ ఓటు మీ ఆయుధం.. మీ పిల్లల గురించి ఆలోచించుకోండి. వారి భవితతో పాటు రాష్ట్ర భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని మీ ఆయుధాన్ని సరిగా ఉపయో గించండి' అని చంద్రబాబు ప్రజలకు సూచించారు. జగన్‌రెడ్డి దోపిడీ రాజ్యంలో పేదలు మరింత పేదలుగా మారారని.. సాంకేతిక రంగంలో పెను మార్పులు వచ్చాయని.. అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుని పేదలను ధనికులుగా బాధ్యత తాము తీసుకుంటామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. జగన్ దోపిడీని వివరిస్తూ.. మన ఇసుక హైదరబాద్, బెంగళూరు, చెన్నైలలో దొరుకుతుందని మనకు మాత్రం అందుబాటులో ఉండటం లేదని.. అదే విధంగా నాసిరకం మద్యాన్ని బిల్లులు లేకుండా అమ్ముతూ జగన్ ఇబ్బడి ముబ్బడిగా దోచుకుంటున్నారని.. ఈ దోపిడీని అరికట్టాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పిలుపునిచ్చారు. మహిళలను మరింత శక్తివంతులుగా చేయటానికి 'మహాశక్తి' పథకాన్ని ప్రకటించామని.. అందులో భాగంగా కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున అందిస్తామని, ప్రతి పేద కుటుంబానికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు అందిస్తామని చంద్రబాబు వివరించారు.



పులివెందులలో టీడీపీ నూతన కార్యాలయంలో కడప జిల్లా పార్టీ నేతలతో జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు

## ఉత్తరాంధ్ర రూపు మారుతోందట!
## నిజమే... జగన్ దెబ్బకు విలవిలలాడుతోంది!

- విశాఖలో రూ.2,200 కోట్ల పెట్టుబడి పెడతామన్న లులూను తరిమేశారు
- రూ.70వేల కోట్ల పెట్టుబడి పెడతామని అదానీ అంటే అంతొద్దని భారీగా కుదించారు
- ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, బ్లాక్ చైన్ టెక్నాలజీస్‌ని తరిమేశారు
- రుషికొండకు బోడిగుండు కొట్టారు
- భోగాపురం ఎయిర్‌పోర్టు అతీగతీ లేదు
- అయినా.. రానున్న రోజుల్లో విశాఖ, ఉత్తరాంధ్ర రూపురేఖలు మారుతాయంటున్న జగన్!
- అధికారం చివరి దశలో ముఖ్యమంత్రి అరకొర శంకు స్థాపనలతో రూపు మారుతుందా?



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వేగంగా అభివృద్ధి చెందుతూ నవ్యాంధ్ర ఏర్పడిన తరువాత అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధతో ప్రగతి పథంలో మరింత వడివడిగా ముందుకు సాగిన విశాఖపట్నం ఉత్తరాంధ్ర ప్రాంత వికాసానికి ఇంజన్‌లా రూపుదిద్దుకుంది. అట్టి విశాఖ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భూకబ్జాలు, అక్రమణలు, అరాచకాలకు అడ్డాగా మారింది. శాంతికాముకులైన విశాఖ, ఉత్తరాంధ్ర ప్రజలు వైసీపీ నాయకుల ఆగడాలకు బెంబేలెత్తి పోతున్నారు.

నాలుగేళ్లకు పైగా ఉత్తర కోస్తాని తన అనుచర గణం అక్రమార్జనకు, ఆగడాలకు బలిచేసిన జగన్‌రెడ్డి...మంగళవారం నాడు రెండు మూడు ప్రాజెక్టులకు భూమిపూజ చేసి రానున్న రోజుల్లో విశాఖతోపాటు ఉత్తరాంధ్ర రూపురేఖలు వచ్చే రోజుల్లో మారనున్నాయని తెలవిచ్చారు. మరి గత నాలుగేళ్లకుపైగా ఈ ప్రాంత ప్రజలకు ఆయన చేసిన మేలేమిటి?

ఉత్తరాంధ్ర ప్రాంతానికి జగన్ ప్రభుత్వం ప్రత్యేకంగా ఎట్టి మేలు చేయకపోవడమేకాక.. అంతకుముందు ఎంతో కష్టపడి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చిన, చేపట్టిన పలు ప్రాజెక్టులకు పలు ఆటంకాలు సృష్టించి వాటిని తరిమేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌ది. అలా పారిపోయిన ప్రాజెక్టుల్లో కొన్ని:

1. గతంలో రూ.2,200కోట్ల పెట్టుబడితో 15 వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు కల్పించే అంతర్జాతీయ ప్రసిద్ధిగాంచిన లులూ ప్రాజెక్టును పారదోలింది జగన్‌రెడ్డి ప్రభుత్వం. దాని స్థానంలో కేవలం రూ.600 కోట్లతో విశాఖలో రహేజా గ్రూపు ప్రతిపాదించిన ఇనార్బిట్ మాల్‌కు జగన్ భూమిపూజ చేసి దీంతో విశాఖ రూపురేఖలే మారిపోతాయ నటం విడ్డూరం.
2. చంద్రబాబు కృషితో రూ.70వేల కోట్ల పెట్టుబడితో వేలాదిమందికి ఉద్యోగాలిచ్చే అదానీ డేటా సెంటర్‌ను రద్దు చేసి దీర్ఘకాలం విరామం తరువాత ఆ పెట్టుబడిని భారీగా కుదించి శంకు స్థాపన చేస్తే విశాఖ తీరు మారుతుందా?
3. విశాఖలో రూ.40వేల కోట్లు విలువ చేసే భూములఅక్రమణకు గురై వైసీపీ నేతల చేతుల్లోకి వస్తే విశాఖ, ఉత్తర కోస్తా ఏ విధంగా బాగుపడుతుంది?
4. ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్, బ్లాక్ చైన్ టెక్నాలజీస్ లాంటి అంతర్జాతీయ ఐటీ కంపెనీలను విశాఖ నుండి తరిమేసి, ఐటీ స్టార్టప్ కంపెనీలకు అడ్రస్‌గా ఉండే మిలీనియమ్ టవర్స్‌ను ఖాళీ చేయించి అధికారం చివరలో ఉత్తర కోస్తా ప్రాంత రూపురేఖలను జగన్‌రెడ్డి ఏవిధంగా మార్చగలరు?
5. రాష్ట్రానికే తలమానికమైన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని అడ్డుకోలేని ముఖ్యమంత్రి విశాఖ రూపురేఖలను మారుస్తానంటే ప్రజలు నమ్ముతారా?
6. పర్యాటకానికి, ప్రకృతి రమణీయతకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచే రుషికొండను బోడిగుండు చేస్తే విశాఖ విలపిస్తుందా? లేక వికసిస్తుందా జగన్‌రెడ్డి?
7. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టబడిన భోగాపురం విమానాశ్రయం గతేమిటో ఎవరికీ తెలియదు. అయినా.. ఉత్తరాంధ్ర వచ్చే రోజుల్లో వికసిస్తుందని జోకులు పేలుస్తున్నారు జగన్‌రెడ్డి.
8. విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టు ప్రతిపాదనను రద్దుచేసి, విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, విశాఖ రైల్వే జోన్ గురించి నాలుగేళ్లకు పైగా నోటికి తాళం వేసుకుని అధికారం చేజారిపోయే తరుణంలో విశాఖ, ఉత్తరకోస్తా రూపురేఖలు రానున్న రోజుల్లో గణనీయంగా మారనున్నాయని ముఖ్యమంత్ర జగన్ మంగళవారంనాడు వ్యాఖ్యానించారు.

ఈ ప్రయత్నంలో జగన్ జరుగుతున్న, జరుగనున్న కొన్ని వాస్తవాలను ప్రజలకు గుర్తుచేశారు. ఒకటేమిటంటే.. చంద్రబాబు హయాంలో ప్రగతిరథాలెక్కిన విశాఖ, ఉత్తరకోస్తాలు జగన్ దెబ్బకు ఊపిరాడక విలవిలలాడుతున్నాయి. రెండో నిజం.. చంద్రబాబునాయుడు రానున్న ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి అయి ఈ ప్రాంతాల రూపురేఖలను మారుస్తారని.

సత్యమేవ జయతే!



# సీమ సాగునీటి ప్రాజెక్టులకు గండ్లు కొట్టిన ద్రోహి జగన్

## గండికోట ప్రాజెక్టును సందర్శించిన చంద్రబాబు




(మొదటి పేజీ తరువాయి)

చేతగాని ఇరిగేషన్ మంత్రి 'బ్రో' సినిమా గురించి కబుర్లు చెబుతున్నారు... వీళ్లు మంత్రులా.. బుద్ధి,జ్ఞానం ఉన్నాయా? అని ప్రశ్నించారు.

దక్షిణ భారతదేశంలో అతి తక్కువ వర్షపాతం నమోదయ్యేది కడప జిల్లాలోనే. సగటు వర్షపాతం 700మిల్లీమీటర్లే. పెన్నా, చిత్రావతి, కుందూ, సగిలేరు, పాపాఘ్ని, బహుదా,చెయ్యేరు వంటి నదులు ఈ జిల్లాలో ఉన్నాయి. జిల్లాలో ఎక్కువ సాగు పెన్నా బేసిన్ పైనే ఆధారపడింది. జిల్లాలో మొత్తం భూమి 37.95 లక్షల ఎకరాలైతే, సాగులో ఉన్నది కేవలం 15.60లక్షల ఎకరాలే. నీటి సదుపాయం ఉన్నభూమి కేవలం 5 లక్షల ఎకరాలే. మొత్తం 37.95లక్షల ఎకరాలకు సక్రమంగా నీరు అందితే, జిల్లా రూపురేఖలే మారిపోతాయి. సాగునీరు కడప జిల్లాకు వరమని చంద్రబాబు వివరించారు. టీడీపీ ప్రభుత్వంలో రేట్లు పెంచకుండా కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చి పనులు జరిగేలా చేశామని.. రాత్రిళ్లు ప్రాజెక్టుల వద్ద పడుకొని పనులు జరిగేలా చూశామని తెలిపారు.

రాయలసీమలోని ప్రధాన ప్రాజెక్టుల స్థితిగతులను చంద్రబాబు ఈ క్రింది విధంగా వివరించారు.

**తెలుగుగంగ :**

మొత్తం ఆయకట్టు 1.08 లక్షల ఎకరాలు. టీడీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు పెట్టిన ఖర్చు రూ.504కోట్లు అయితే, వైసీపీ ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.383 కోట్లు. ఆయకట్టు పెంచడానికి ఈనాలుగేళ్లలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పోతిరెడ్డిపాడు నీటి సామర్థ్యం పెంచి, ఆ నీటిని తెలుగుగంగకు తరలిస్తామన్న హామీని జగన్‌విస్మరించారు.

**గాలేరు-నగరి సుజల స్రవంతి :**

మొత్తం ఆయకట్టు 1,55,000 ఎకరాలు. టీడీపీ హయాంలో రూ.1546 కోట్లు ఖర్చుపెట్టి ఫేజ్-1లో 84శాతం పనులు, ఫేజ్-2లో 26శాతం పనులు పూర్తిచేశాం. వైసీపీ ప్రభుత్వం రూ.557 కోట్లు ఖర్చు పెట్టింది. పనులు మాత్రం జరగలేదు. జూన్ 2020 నాటికి ప్రాజెక్ట్ పూర్తిచేస్తామన్న జగన్‌హామీ ఎప్పుడు నెరవేరుతుంది?

**గండికోట రిజర్వాయర్ :**

టీడీపీ ప్రభుత్వం 2017-18 నాటికే 12 టీఎంసీల నీరు నిల్వచేయడానికి పనులు చేసింది. నిర్వాసితులకు రూ.665 కోట్ల పరిహారం ఇచ్చింది. రూ.128కోట్లతో రహదారి నిర్మించింది. నిర్వాసితులకు రూ.10 లక్షలు, పునరావాసం కింద రూ.7 లక్షలు, 5సెంట్ల ఇంటిస్థలం ఇస్తామన్న హామీలను జగన్ నెరవేర్చలేదు. పరిహారం అందక నిర్వాసితులు ఇప్పటికీ రేకులషెడ్లలోనే మగ్గిపోతున్నారు. ఈ ప్రభుత్వం 300 మంది అనర్హులకు పరిహారం దోచిపెట్టింది.

**గండికోట - చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ :**

ఈ ప్రాజెక్ట్ మొత్తం ఆయకట్టు 24వేల ఎకరాలు. 60వేల ఎకరాల స్టెబిలిటీ. ప్రాజెక్ట్ వ్యయం రూ.1744కోట్లు (6 దశల్లో నిర్మాణం) వైసీపీ ప్రభుత్వహయాంలో ఫేజ్-2లో 10శాతం పనులు కూడా జరగలేదు. నాలుగేళ్లలో 27ఎకరాల భూసేకరణ చేయలేకపోయారు. అదీ వీళ్ల పనితనం. గండికోట నీటిని లిఫ్ట్ ద్వారా పైడిపాలెం సీబీఆర్‌కు అందించవచ్చు. నాలుగేళ్లలో అది చేయకుండా రూ.3,500 కోట్ల కొత్త ప్రాజెక్టులు తీసుకొచ్చారు.రూ.2,600 కోట్లతో గ్రావిటీద్వారా నీళ్లు తీసుకెళ్లడానికి కొండలు తవ్వేస్తున్నారు. ఈ పనులు అవసరమా? దేనికి ప్రాధాన్యత ఇవ్వాలి? రూ.3,500 కోట్లు

ఇక్కడ దుర్వినియోగం చేస్తూ,మరోపక్క తనబంధువు, ఎంపీ కంపెనీకి రూ.5,300 కోట్లతో గాలేరు నగరి నుంచి హంద్రీనీవాకు నీళ్లు తీసుకెళ్లే పనులు అప్పగించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు చేయకుండా కేవలం తన మనిషికి రూ.5,300 కోట్లు దోచిపెట్టడానికి సిద్ధమయ్యారు. జగన్‌దోచిపెడుతున్న రూ.8,500 కోట్లతో, అదనంగా ఒక్క రాయలసీమలోనే 15వేల ఎకరాలకు బిందుసేద్యం ద్వారా నీరు అందించవచ్చు. ఇవి కాకుండా రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్ట్ పేరుతో మరో దోపిడీకి తెరలేపారు.

**అవుకు టన్నెల్ :**

టీడీపీ ప్రభుత్వం రూ.452 కోట్లతో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేసింది. 22-09-2018న పనులు ప్రారంభించి, 20వేల క్యూసెక్కుల నీరు గండికోటకు అందించాం.

అవుకు ఎడమ సొరంగాన్ని 2020 నాటికి పూర్తిచేస్తానన్న జగన్‌రెడ్డి, ఇంత వరకు ఎలాంటి పనులు చేయలేదు.

**పించా ప్రాజెక్ట్:**

మొత్తం ఆయకట్టు 3,773ఎకరాలు.ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల లక్ష క్యూసెక్కులకు పైగా వరదనీరు వచ్చి, ప్రాజెక్ట్ మట్టి అనకట్ట కొట్టుకుపోయింది.

**అన్నమయ్య ప్రాజెక్ట్ :**

మొత్తం ఆయకట్టు 22,500ఎకరాల. దీన్నికూడా ఇసుక మాఫియాతో బలితీసుకున్నారు. వరదనీరు ధాటికి 62మంది చనిపోయారు. మొత్తం రూ.6వేల కోట్ల నష్టం వాటిల్లింది. ఇంతవరకు జరిగిన నష్టంపై ఈ ప్రభుత్వం ఆలోచించలేదు.

**నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు గాలికి.. కొత్తప్రాజెక్టుల పేరుతో దోపిడీ...**

జగన్ రెడ్డి పనులన్నీ పిచ్చిపనులే.

రాయలసీమలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్ని పూర్తిచేయని జగన్, కొత్త ప్రాజెక్టులు కడతానంటూ దోపిడీకి తెరతీశారు. రూ.12,000కోట్లతో కొత్తగా 10 ప్రాజెక్టులు అంటూ డ్రామాలు మొదలెట్టాడు. పులివెందులకు నీళ్లంటూ రూ.3,556 కోట్లతో మొదలుపెట్టిన గండికోట-చిత్రావతి, గండికోట-పైడిపాలెం ప్రాజెక్టులు ఇప్పటికే అటకెక్కాయి. జీ.ఎన్.ఎస్.ఎస్ నుంచి హెచ్.ఎన్.ఎస్.ఎస్ (పులివెందుల చక్రాయపేట నుంచి కదిరిమీదుగా తంబళ్లపల్లికి నీటి తరలింపు) పేరుతో మంత్రి పెద్దిరెడ్డికి రూ.5,036 కోట్ల పనులు అప్పగించారు. గతంలో పనులుచేసిన కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వకుండా ఏడిపిస్తున్న జగన్‌రెడ్డి, పెద్దిరెడ్డికి మాత్రం రూ.600కోట్ల బిల్లులు క్లియర్ చేశారు. మంత్రులే కాంట్రాక్టర్లు అయితే పనులు చేస్తారా? అసలు ఈ పనులు అవసరంలేదు? కేవలం దోపిడీ కోసమే చేపట్టారు. 10శాతం పెండింగ్ ఉన్న హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేయ కుండా కొత్త కాలువలు తవ్వారు. భైరవాని తిప్ప ప్రాజెక్ట్ పూర్తయితే రాయదుర్గం నియోజకవర్గానికి నీరు అందుతుంది. అది చేయకుండా అవసరంలేని పనులు చేస్తు న్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశా రు. ముఖ్యమంత్రికి ఒక జబ్బు ఉంది. మంచిపని ఎవరు చేసినా ఆయన భరించలేరు. అందుకే టీడీపీ ప్రభుత్వం ప్రారంభించిన, పనులు చేసిన ప్రాజెక్టుల్ని నాశనంచేశారు. కడప స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఎన్నిసార్లు శంకుస్థాపన చేశారు? ఎప్పటికీ పూర్తిచేస్తా రు? కర్నూల్లో మేం విమానాశ్రయం నిర్మి స్తే ఈ పిచ్చివాడు తనపేరు పెట్టుకున్నాడు. తన తండ్రిపేరు కూడా తీసేసి తనపేరు వేసుకుంటున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు వచ్చినట్టయితే, రాయలసీమ నీటి సమస్య పరిష్కారమయ్యేది. రిజర్వాయర్లు, చెరువులు నింపితే, ఐదేళ్లు కరువు వచ్చినా సమస్య ఉండదు. ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరి నీటిని బనకచర్లకు తీసుకొచ్చి, రాయలసీమను సస్యశ్యామలం చేయడమే నాకల. అది చేసి తీరతాను. రౌడీయిజం చేయడం రాజకీయం కాదు.. ప్రజల్ని మెప్పించడమే రాజకీయమని చంద్రబాబు నొక్కి చెప్పారు.



# అమరావతి నినాదాలతో దద్దరిల్లిన పులివెందుల

పులివెందుల: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో అమరావతి నినాదాలు మారుమోగాయి. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కడప జిల్లా పులివెందుల గడ్డపై సింహగర్జన చేశారు. సాగునీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా బుధవారం గండికోట ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం రాత్రి పులివెందులలో చంద్రబాబు రోడ్‌షో నిర్వహించి, బహిరంగ సభలో మాట్లాడారు. ఈ సభకు భారీగా జనం తరలిరావడంతో చంద్రబాబు రెట్టించిన ఉత్సాహంతో ప్రసంగించారు. మన రాజధాని ఏది అని చంద్రబాబు అడగటంతో సభకు హాజరైన జనం ఉత్సాహంగా అమరావతి అని బదులిచ్చారు. వేలాది గొంతుకల అమరావతి నినాదాలతో పులివెందుల దద్దరిల్లింది. రాజధానిగా అమరావతికి పెద్దఎత్తున పులివెందుల వాసులు మద్దతు పలికారు. ఈ ముఖ్యమంత్రి కోసం ప్రజలు పులివెందుల నుంచీ విశాఖ వరకూ పోవాలా అని చంద్రబాబు ప్రశ్నించారు. తనను తక్కువ అంచనా వేయొద్దని, కొదమసింహంలా అణచివేస్తానని వైసీపీ నేతలను హెచ్చరించారు. పులివెందులలో తన సభను అడ్డుకునేందుకు ప్రయత్నించారని,ఎవరొస్తారో రండి చూసుకుందాం అంటూ సీఎం జగన్ సొంత నియోజకవర్గంలో సవాల్ విసిరారు. తాడేపల్లి ప్యాలెస్ నుండి లైవ్‌లో చూడాలనే తన సభను పులివెందులలో పెట్టామన్నారు. ఇవాళ పులివెందులలో తన సభకు ఎలాంటి స్పందన వచ్చిందో జగన్ చూడాలన్నారు. పులివెందుల ప్రజల్లో ఇప్పుడు తిరుగుబాటు కనిపిస్తోందన్నారు. ఈ ప్రజలను చూసైనా తాడేపల్లిలో ఉన్న నేతలో మార్పు రావాలని ఎత్తిపొడిచారు. చేసిన పాపాలు ఎక్కడికీ పోవు.. అవే శాపాలుగా మారతాయన్నారు. స్థానిక టీడీపీ నేతలు వై నాట్ పులివెందుల అంటున్నారన్నారు. పులివెందులలో బుల్లెట్ లాంటి బీటెక్ రవిని గెలిపించాలి. పులివెందులలో టీడీపీ జెండా ఎగరాలి. పులివెందులను గుండెల్లో పెట్టుకుని చూసుకునే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. రాయలసీమ ఆశాజ్యోతి ఎన్టీఆర్. రాయలసీమలో ప్రాజెక్టులు కట్టింది టీడీపీనే. గండికోటకు నీళ్లు తెచ్చిన ఘనత టీడీపీది.పులివెందులలో తెలుగుదేశం పార్టీ ఎందుకు గెలవాలో నేను చెప్తా. పులివెందులకు నీళ్లిచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది. పోలవరం ప్రాజెక్టును నాశనం చేసిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. కేంద్రం ఆంధ్రులకు ఇచ్చిన పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని విమర్శించారు. ప్రాజెక్టుల పేరిట రూ.5 వేల కోట్లు దోచుకోవాలన్నది జగన్ ప్రణాళిక అని ఆరోపించారు. పులివెందుల రైతులను జగన్ దారుణంగా మోసం చేశాడని అన్నారు. పులివెందులలో టన్నెల్ అంటున్నారు. అది మోసం కాదా? అని నిలదీశారు. నీళ్లు లేని కాలువలకు కనెక్షన్ ఇస్తాడంట అంటూ చంద్రబాబు ఎద్దేవా చేశారు. రాయలసీమ ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని చంద్రబాబు కొనియాడారు. రాయలసీమకు నీళ్లు ఇచ్చాకే, చెన్నైకి నీళ్లు ఇవ్వాలని నాడు ఎన్టీఆర్ చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఎస్ఆర్‌బీసీ ప్రారంభించిన వ్యక్తి ఎన్టీఆర్ అని వెల్లడించారు. మేం అధికారంలోకి వచ్చాకగండికోటలో శ్రీకృష్ణదేవరాయులు విగ్రహం ఏర్పాటు చేస్తాం. పులివెందులకు హైవే వస్తుందంటే అది టీడీపీ ఘనతే. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలని తపించాను. కానీ, వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదు. కానీ టీడీపీ అధికారంలోకి వచ్చాక రాయలసీమలోని ప్రతి ఎకరానికీ నీరిచ్చే బాధ్యత నాదే' అంటూ చంద్రబాబు ప్రసంగించారు. నిన్న ఈ ముఖ్యమంత్రి అంటున్నారు. విశాఖలో ఓ షాపింగ్ మాల్ కడుతున్నారంట... దానికి ఈయనే భూమిపూజ చేశారంట. ఇప్పుడు ఆ షాపింగ్ మాల్ తో ఉత్తరాంధ్ర అభివృద్ధి జరిగిపోయిందంట... ఏం తమ్ముళ్లూ... ఈ ముఖ్యమంత్రి ఏం మాట్లాడినా మనం నమ్మాలి! ఆయన ఏం మాట్లాడినా మనం విమర్శించకూడదు" అంటూ ధ్వజమెత్తారు. ఈ మహానాయకుడు ఇంగ్లీషు మీడియం పెడతాడంట... మీకందరికీ తెలివి వస్తుందంట... ఉద్యోగాలు వస్తాయంట! వేముల జూనియర్ కాలేజీని చూస్తే... నాడు-నేడుతో విద్యఎంతో అభివృద్ధి చెందిందని ప్రచారం చేసుకున్నాడు. కానీవేముల జూనియర్ కాలేజీలో ఉత్తీర్ణతశాతం సున్నా..ఏమనాలి ఈయనను? గొప్ప నాయకుడు కదూ.. అంటూ ఎద్దేవా చేశారు. నేను గట్టిగా మాట్లాడితేనే పులివెందులలో బస్టాండ్ కట్టారు. పులివెందులలో 8 వేల గృహాలు అన్నారు... కట్టారా? పులివెందులలో ఫిష్ మార్ట్ అన్నారు... వచ్చిందా అని అడిగారు. వివేకా హత్యకేసులో పోరాడుతున్న ఆడబిడ్డ సునీత పులివెందుల పులి. వివేకాని చంపిన వాళ్లే నారాసుర రక్తచరిత్ర అని రాశారు. బాబాయ్‌ని ఎవరు చంపారో పులివెందుల వాసులకు తెలీదా?. ధర్మాన్ని కాపాడాలని పులివెందుల వాసుల్ని కోరుతున్నా. వచ్చే ఎన్నికల్లో పులివెందుల ప్రజలు ధర్మం పక్షాన నిలబడాలి.మరో ఆడబిడ్డ పాపం షర్మిల. ఎంపీ సీటు ఇస్తానని షర్మిలను జగన్మోహన్ రెడ్డి ఊరూరా తిప్పారు.ఎన్టీఆర్ తెచ్చిన ఆడబిడ్డలకు సమాన హక్కుచట్టానికి రాజశేఖర్ రెడ్డి సరేనని ఆస్తిలో జగన్-షర్మిలకు సమవాటా ఇస్తానన్నాడు. షర్మిలకు ఆస్తిలో సమవాటా జగన్మోహన్‌రెడ్డి ఇవ్వకపోవడంతో ఆమె తెలంగాణలో తిరుగుతోందని చంద్రబాబు అన్నారు.



# ఇసుకపై జగన్ దోపిడీ రూ.5,400 కోట్లు!

వినుకొండ: జగన్ ఇసుకాసురుడుగా మారాడు, ఇసుకను పందికొక్కులా తింటున్నాడు,టీడీపీ హయాంలో రూ.1500 ఉన్న ట్రాక్టర్ ఇసుక జగన్‌పాలనలో రూ.5వేలు. జగన్ ఇసుక దోపిడీ ఐదేళ్లలో రూ.5400 కోట్లని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. వినుకొండ ఎన్టీఆర్ సర్కిల్‌లో బుధవారం జరిగిన భారీ బహిరంగసభలో లోకేష్ మాట్లాడుతూ జగన్ ఇసుక కోసం ప్రజల ప్రాణాలు తీస్తున్నాడు. స్వర్ణముఖి నదిలో 10 అడుగులు తవ్వాల్సిన చోట 30 అడుగుల లోతుతవ్వేసారు. చంద్రగిరి మండలం రెడ్డివారిపల్లె స్వర్ణముఖి నది ఇసుక గుంతలో పడియువకుడు కార్తీక్ చనిపోయాడు. ఎంతో భవిష్యత్తు ఉన్న కార్తీక్‌ని సైకో జగన్ చంపేసాడు. జగన్ ఇసుక మాఫియా తవ్విన గుంతల్లో పడి వందల మంది ప్రాణాలు పోయాయి. ఇవన్నీ సైకో జగన్ శాండ్ మాఫియా చేసిన హత్యలే. దీనికి కారణం అయిన వారిపై టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటాం.

### వరద బాధితుల వద్దకువెళ్లే తీరికలేదా?

జగన్‌కి పేదలంటే కోపం. నేను ముందే చెప్పా జరగబోయేది పేదలకు, దోపిడీదార్లకు మధ్య యుద్ధం అని. ఇప్పుడు అదే నిజం అయ్యింది. గోదావరి వరదలు వచ్చి పేద ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే జగన్ ప్యాలస్‌లో పడుకున్నాడు. వరదల్లో చిక్కుకున్న వారిని కనీసం పరామర్శించడానికి ఆయనకి మనస్సు రాలేదు. వేరే పనులకు ఆయనకు టైం ఉంది. కానీ వరద మీద సమీక్ష చెయ్యడానికి టైం లేదు. బాధితుల్ని పరామర్శించడానికి టైం లేదు. వరద తగ్గాక నిత్యావసర సరుకులు ఇస్తాం అంటుంది ఈ సైకో ప్రభుత్వం. అప్పటి వరకూ పేద ప్రజలు ఏం తినాలి? ఇళ్ళన్నీ నీట్లో మునిగిపోయాయి. సైకో జగన్ పునరావాస కేంద్రాల్లో పాచిపోయిన అన్నం పెడుతున్నాడు. కుళ్లిపోయిన కూరగాయలు, రెండు ఇళ్లకు ఒక క్యాబేజ్ ఇచ్చాడంట. ప్రజలు బాధల్లో ఉంటే చూసి నవ్వుకునే సైకో మనస్తత్వం జగన్ ది. అదే చంద్రబాబు సీఎం గా ఉన్నప్పుడు వరదవస్తే అధికారుల కంటే ముందు ఆయనే అక్కడ ఉండి ఆదుకునే వారు. పేదలపై ప్రేమ అంటే అది.

### వినుకొండగడ్డపై పాదయాత్ర అదృష్టం

యువగళం, మనగళం, ప్రజాబలం. చిత్తూరు జనసంద్రంగా మారింది, అనంతపురం అదిరిపోయింది,కర్నూలు కదం తొక్కింది,కడప కసిపెంచింది, నెల్లూరు నాటు దెబ్బకి జగన్ దిమ్మతిరిగింది, ప్రకాశంలో జనసునామి, ఇప్పుడు గుంటూరు గర్జించింది. పౌరుషాల గడ్డ పల్నాడు. శ్రీరాముడు అడుగుపెట్టిన పుణ్యభూమి వినుకొండ. శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం, జామియా మస్జిద్ ఉన్న నేల విను కొండ. గొప్ప కవి గుర్రం జాషువా జన్మించిన గడ్డ వినుకొండ. ఎంతో ఘనచరిత్ర ఉన్న వినుకొండ నేలపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం.

### అడ్డుకుంటే వైకాపాకి అంతిమయాత్రే!

జగన్‌ని చూస్తే నాకుజాలేస్తుంది. యువగళాన్ని ఆపడానికి సైకో జగన్ఎన్నో ప్రయత్నాలు చేసాడు.పోలీసుల్ని పంపాడు మనం తగ్గేదేలేదు అన్నాం. మైక్ వెహికల్ లాక్కున్నాడు. ఇది స్వర్గీయ శ్రీ ఎన్టీఆర్‌గారి గొంతు. ఈగొంతు నొక్కే మగాడు పుట్టలేదు. మధ్యలో ఫ్లెక్సీలు పెట్టాడు మన వాళ్లు చించేసారు. వాళ్లు గుడ్లు వేసారు మన వాళ్లు ఆమ్లెట్‌వేసి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు. వినుకొండలో ఫైరింగ్ వరకూ వచ్చింది.బాంబులకే భయపడం..బుల్లెట్లకు భయపడతామా? భయం మా బ్లడ్‌లో లేదు సైకో జగన్. వైసీపీ సిల్లీ ఫెల్లోస్‌కి మరోసారి చెబుతున్నా. చిల్లర వేషాలు వద్దు. సాగనిస్తే పాదయాత్ర... అడ్డుకుంటే వైసీపీకి అంతిమయాత్ర.



### కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. జగన్‌కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీఅకౌంట్‌లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు పెంచాడు, కరెంటు బిల్లులు పట్టుకుంటేనే షాక్ కొడుతోంది. ఆర్టీసీ బస్ ఛార్జీలు 3సార్లు, ఇంటి పన్ను, చెత్త పన్ను, పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్‌పై కూడా బాదుడే బాదుడు. జగన్ కట్టింగ్ మాస్టర్. అన్న క్యాంటీన్, పండుగ కానుక, పెళ్లి కానుక, చంద్రన్న భీమా, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఫీజు రీయింబర్స్మెంట్, 6లక్షల పెన్షన్లు, డ్రిప్ ఇరిగేషన్ కట్ దేశారు. 100సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం జగన్.

### బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం

బీసీలు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూసాను. సైకోపాలనలో 26 వేల బీసీలపై అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం.

### మహిళల కష్టాలు తీర్చేందుకే మహాశక్తి

జగన్ మహిళల్ని నమ్మించి మోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయ హస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తా అని మోసం చేసాడు. 2,200 కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను... కన్నీళ్లు తుడుస్తాను. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి: 18 ఏళ్లు నిండిన మహిళలకు-నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం: ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు. 3) దీపం పథకం: ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం:మహిళలకు ఉచిత ప్రయాణం.

### యువత భవితను దెబ్బతీసిన జగన్

జగన్ యువత భవిష్యత్తుపై దెబ్బ కొట్టాడు. యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలి అని జగన్ కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జీఓ.77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికి ఫీజురీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

### మోటార్లకు మీటర్లు పెడితే పగలగొట్టండి!

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్ళు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి. టీడీపీ మీకు అండగా ఉంటుంది. రైతుల బాధలు చూసాం. ఇన్పుట్ సబ్సిడీ, డ్రిప్, రైతు రథాలు అందిస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20వేలు ఇస్తాం.

### మైనారిటీలకూ తప్పని చిత్రహింసలు

జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హజీరా. ఇలా ఎంతోమంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్,మౌజమ్‌లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధికి నిధులు కూడా ఇవ్వడం లేదు. 2014లో బీజేపీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశాం. అయినా ఏనాడూ మైనార్టీల పై ఒక్క దాడి జరగలేదు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం.

### వినుకొండను అభివృద్ధి చేసింది టీడీపీ!

వినుకొండ నియోజకవర్గాన్ని రూ.2,400 కోట్లతో అభివృద్ధి చేసింది టీడీపీ. పల్నాడు ముద్దు బిడ్డ జీవీ. ఆంజనేయులు నేను మంత్రిగా ఉన్నప్పుడు నాతో నిధుల కోసం పోరాడేవారు. తాగు, సాగు నీటి ప్రాజెక్టులు, పేదలకు ఇళ్లు, గ్రామాల్లో సిసి రోడ్లు, బ్రిడ్జిలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసాం. కానీ మీరు పాలిచ్చే ఆవుని వద్దనుకొని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారు. వినుకొండని అభివృద్ధి చేస్తారని మీరు భారీ మెజారిటీతో బొల్లా బ్రహ్మనాయుడుని గెలిపించారు. కానీ ఆయన వినుకొండకి పొడిచింది ఏంటి? 4 ఏళ్ల క్రితం ఎక్కడ వినుకొండ ఎక్కడ ఉందో ఇప్పుడూ అక్కడే ఉంది. టిడిపి హయాంలో ప్రారంభించిన పనులకు రిబ్బన్ కట్టింగ్ చేస్తున్నాడు.

### పోలీసుల డబ్బూ కొట్టేసిన గజదొంగ

జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దుచేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. ఇప్పుడు జీపీఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జీపీఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతిరోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది. ఇప్పుడు ఏకంగా పోలీసులకు ఇచ్చే అలవెన్స్ కూడా కట్ చేసాడు జగన్. 15శాతం అలవెన్స్ కట్‌చేసాడు. ఎస్ఐ కి 10 వేలు,హెడ్ కానిస్టేబుల్‌కి 8 వేలు, కానిస్టేబుల్‌కి 6 వేలు కట్ చేసాడు. ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది.

### కబ్జాలరాయుడు ఎమ్మెల్యే బొల్లా

ఎమ్మెల్యే ఇంటి పేరు బొల్లా... చెప్పే మాటలన్నీ డొల్ల. ఎమ్మెల్యే పేరు బ్రహ్మనాయుడు కాదు.. కబ్జాలరాయుడు. వినుకొండలో మైనార్టీ సోదరుడు ఫరీద్ కుటుంబానికిచెందిన సర్వేనంబర్ 214లో మూడు ఎకరాల భూమిని కబ్జా చేసాడు. ప్రశ్నించినందుకు ఫరీద్ మనవడు నాగూర్ వలీని పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్ళి చితకబాదారు. తెల్లపాడులో వైశ్య సామాజికవర్గానికి చెందిన శ్రీనుకి చెందిన ఎనిమిది ఎకరాల భూమిని కబ్జా చేసాడు. వెంకుపాలెం వద్ద డైరీకి రోడ్డు వేసుకోవడానికి దళిత మహిళకి చెందిన 1.50 ఎకరాల భూమిని కబ్జాచేసాడు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి సెంటుస్థలాల పేరుతో మళ్లీ ప్రభుత్వానికే 20కోట్లకి అమ్మేసాడు. బ్రాహ్మణపల్లి రెవెన్యూ పరిధిలో 170 ఎకరాల ప్రభుత్వ భూములను కాజేశాడు. పసుపులేరు బ్రిడ్జి వద్ద 62ఎకరాల ప్రభుత్వభూమి ఆక్రమించాడు.

### వినుకొండలో బి ట్యాక్స్ బెడద

గుండ్లకమ్మ నది, వాగుల నుండి ఇసుక దోపిడీ చేస్తున్నాడు. ప్రభుత్వ భూములు, చెరువుల్లో మట్టినీ దోచేస్తున్నాడు. కబ్జాల రాయుడు కనుసన్నల్లోనే బియ్యం, మద్యం, గుట్కా మాఫియాలు నడుస్తున్నాయి. నియోజకవర్గంలో ఏ పని జరగాలన్న ఎమ్మెల్యేకి "బీ "టాక్స్ చెల్లించాల్సిందే. వినుకొండలో అపార్ట్మెంట్ నిర్మించాలంటే "బీ"టాక్స్ కట్టాల్సిందే. కబ్జాల రాయుడు చేతగాని వాడు. 4ఏళ్లలో పీకింది ఏమిలేదు. పరిశ్రమల పేరుతో ప్రభుత్వ భూములని అక్రమ రిజిస్ట్రేషన్లతో కొట్టేసి,వాటిపై వందల కోట్లు బ్యాంకుల్లో రుణాలు తెచ్చుకుంటున్నాడు. వినుకొండ మున్సిపాలిటీని ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మార్చేసాడు. బొల్లాపల్లి మండలంలో రెవెన్యూ రికార్డులు తారుమారు చేయించి 13వేల ఎకరాలకు 8వేల పాస్ బుక్‌లు ఇప్పించి 100కోట్లు దోచేసాడు ఎమ్మెల్యే. ఈ కబ్జారాయుడుని ఓడించకపోతే... వినుకొండలో ఎవరి భూమీ మిగలదు. కొండలు మింగేస్తాడు.. మట్టి, ఇసుక కనిపించదు.

### జగన్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

జగన్ వినుకొండకి అనేక హామీలు ఇచ్చాడు. వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మించి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా అన్నాడు. వినుకొండలో మైనార్టీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తానని అన్నాడు. వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మారుస్తా అన్నాడు. ఇచ్చిన ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదు. వినుకొండ సమస్యల గురించి అడిగే దమ్ము కబ్జాల రాయుడుకి లేదు. 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం. వినుకొండలో భారీ మెజారిటీతో టిడిపిని గెలిపించండి. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం.

### వరికపూడిశెల పూర్తిచేస్తాం!

ఫ్లోరైడ్ సమస్య గురించి నేను తెలుసుకున్నాను. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా నియోజకవర్గంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం. బొల్లాపల్లి మండల తాగు, సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మిస్తాం. టిడిపి గెలిచిన మూడేళ్ల లోనే ప్రాజెక్టు పూర్తి చేస్తాం.పరిశ్రమలు తీసుకొచ్చి పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పూర్తిగా దెబ్బతిన్న రహదారుల స్థానంలో కొత్తవి నిర్మిస్తాం. గుండ్లకమ్మ నదిపై చెక్ డ్యాములు నిర్మించి సాగు నీటి వసతి కల్పిస్తాం. వినుకొండలో ముస్లిం మైనారిటీలకు షాదీ ఖానా నిర్మిస్తాం.90 శాతం పూర్తయిన టిడ్కో ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకి అందజేస్తాం. వినుకొండ మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తాం. వ్యవసాయ భూముల్లో రైతులకి ఎన్టీఆర్ జలసిరి బోర్లు, సోలార్ అనుసంధాన మోటార్లు వేయిస్తాం. వరి, మిర్చి, పత్తి, పొగాకు రైతులకు టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తాం.

### బొల్లా భూకబ్జాలపై సిట్ వేస్తాం!

కబ్జాల రాయుడు మారిన ఎమ్మెల్యే బొల్లా భూకబ్జాలపై ప్రత్యేకసిట్ వేస్తాం. భూములు అన్నీ వెనక్కి తీసుకోని పేదలకు పంచేస్తాం. 9నెలలు ఓపిక పట్టండి కబ్జాల రాయుడుకి షాక్ ట్రీట్మెంట్ ఇచ్చే బాధ్యత నాది. టీడీపీ కార్యకర్తల జోలికి రావాలి అంటే భయపడే విధంగా చేస్తాను.చట్టాన్ని అతిక్రమించి వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకుంటాం. అందరి పేర్లు ఎర్రపుస్తకంలో రాసుకుంటున్నా. పోరాడిన ప్రతి కార్యకర్తని ఆదుకుంటాం. కేసులకు భయపడే వాళ్ళు ఎవరూలేరు. ఎక్కువ కేసులు ఉన్న వారికి పెద్ద నామినేటెడ్ పదవులు ఇస్తాం. ప్రస్తుతానికి జేసీ దివాకర్ రెడ్డిగారిపై 74కేసులు ఉన్నాయి. అయినా ఆయన తగ్గడంలేదు. టీడీపీ నాయకుల్ని, కార్యకర్తల్ని ఇబ్బంది పెట్టిన వాళ్లు వినుకొండలో ఉన్నా విదేశాలకు పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తా.

# వినుకొండలో జనసంద్రంగా మారిన యువగళం

## లోకేష్ రాకతో కిటకిటలాడిన ప్రధాన రహదార్లు / అడుగడుగునా యువనేతకు అపూర్వస్వాగతం

వినుకొండ: రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో వినుకొండ పట్టణం జనసంద్రంగా మారింది. యువనేత రాకతో పసుపుజెండాలు, యువగళం పతాకాల రెపరెపలతో వినుకొండ హెరెత్తింది. 173వ రోజు యువగళం పాదయాత్ర గుర్రపునాయుడుపాలెం క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. మధ్యాహ్నం భోజన విరామానంతరం వినుకొండలోకి అడుగుపెట్టగా, లోకేష్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చిన జనంతో రోడ్లన్నీ కిటకిటలాడాయి. వినుకొండ నలుదిక్కులా కిలోమీటర్లమేర ట్రాఫిక్ స్తంభించిపోయింది. వినుకొండ జనప్రభంజనంతో మారుమోగింది. పాదయాత్ర సందర్భంగా లోకేష్‌ను చూసేందుకు జనం భవనాలు, బస్సులు, బ్రిడ్జిలపైకి ఎక్కారు. యువనేతను కలిసేందుకు మహిళలు, యువకులు పోటీపడ్డారు. వేలసంఖ్యలో జనం రోడ్లపైకి రావడంతో అదుపు చేయలేక పోలీసులు చేతులెత్తేశారు. అడుగడుగునా మహిళలు గుమ్మడికాయలతో దిష్టితీస్తూ హారతులుపడుతూ నీరాజనాలు పట్టారు. జయహో లోకేష్



నినాదాలు, బాణా సంచా మోతలతో వినుకొండ పట్టణం దద్దరిల్లింది. వినుకొండ ఎన్టీఆర్ సర్కిల్‌లో నిర్వహించిన బహిరంగసభకు జనం పోటెత్తారు. కనీవినీ ఎరుగనిరీతిలో ప్రజలు యువగళానికి సంఘీభావంగా తరలిరావడంతో నాయకుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. గుర్రపునాయుడుపాలెం నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఉప్పలపాడు, చాత్రగడ్డపాడు, వినుకొండ పట్టణం గుండా నగరాయపాలెం విడిది కేంద్రానికి చేరుకుంది. 173వరోజు యువనేత లోకేష్ 16.1 కి.మీ.ల దూరం పాదయాత్ర చేశారు. ఇప్పటి వరకు యువగళం పాదయాత్ర 2299.6కి.మీ.ల మేర పూర్తయింది. గురువారం యువగళం పాదయాత్ర కొండ్రముట్లలో 2300 కి.మీ.ల మైలురాయికి చేరుకోనుంది.



















## సాగు, తాగు నీరు అందించాలి:

### నూజెండ్ల మండల ప్రజలు

వినుకొండ నియోజకవర్గం ఉప్పలపాడులో నూజెండ్ల మండల రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.కొత్త ఉప్పలపాడు, తలార్లపల్లి, గొల్లపాలెం, త్రిపురాపురం గ్రామాల్లో నాలుగేళ్లుగా మౌలిక సదుపాయాలు లేవు.సమస్యలను పరిష్కరించాలంటూ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు.కొత్త ఉప్పలపాడు గ్రామంలోని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నాలుగు గ్రామాలకు సాగు, తాగు నీరు అందించాలని అధికారులను ఎన్నిసార్లు అడిగినా పట్టనట్టు ఉంటున్నారు.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామాలకు సాగు, తాగు నీరు అందించాలి.

### సమస్యలు పరిష్కరిస్తాం

ముఖ్యమంత్రి జగన్‌కు అడ్డగోలు దోపిడీపై ఉన్న శ్రద్ధ సాగు నీటి ప్రాజెక్టులపై లేదు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సాగు, తాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యమయ్యాయి. టీడీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టులు, వనరులపై రూ.68,294 కోట్లు ఖర్చు చేశాం. జగన్ సీఎం అయ్యాక టీడీపీ చేసిన ఖర్చులో నాలుగో వంతు కూడా ఖర్చుచేయలేదు.ఎత్తిపోతల పథకాలకు కరెంటు బిల్లులు కట్టలేక మూలనబెట్టిన దివాలాకోరు ప్రభుత్వం రాజ్యమేలుతోంది.టిడిపి అధికారంలోకి వచ్చాక లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి కొత్త ఉప్పలపాడు,తలార్లపల్లి, గొల్లపాలెం, త్రిపురాపురం గ్రామాల సాగునీటి సమస్య పరిష్కరిస్తాం.



## సిమెంట్ రోడ్లు, వీధిలైట్లు లేక ఇబ్బందులు:

### వినుకొండ పట్టణ ప్రముఖులు

వినుకొండ చెక్‌పోస్టు సెంటర్‌లో పట్టణ ప్రముఖులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పట్టణంలో సిమెంట్ రోడ్లు, వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. 14వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ఇబ్బందులు పడుతున్నాం. మావార్డులో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీలకు వాహనమిత్ర పథకం అందడం లేదు. ఎస్సీ, ఎస్టీ నిధులు ఇవ్వకుండా మాకు అన్యాయం చేస్తున్నారు. ఓటర్ల జాబితా వెరిఫికేషన్ సందర్భంగా వాలంటీర్ల జోక్యంతో అర్హత కలిగిన కొంత మంది ఓట్లు కోల్పోతున్నారు.ఆరోగ్యశ్రీ పథకం సరిగా అమలు కావడం లేదు. అన్నా క్యాంటీన్లు తొలగించడం వల్ల పేదప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

### స్థానికసంస్థలను ఆర్థికంగా పరిపుష్టం చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

ఏపీలో కోట్లాదిమంది ప్రజల డాటాను దొంగిలించిన గజదొంగ జగన్మోహన్‌రెడ్డి. వాలంటీర్ల సాయంతో ఇష్టారాజ్యంగా ఓట్లు తొలగించడం, లేని వైసీపీ ఓట్లను చేర్పించడం చేస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ.75,760కోట్లు, ఎస్సీ సబ్ ప్లాన్ నిదులు రూ.28,147కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు రూ.5,355కోట్లు, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు రూ.5,400కోట్లు దారిమళ్లించి తీరని ద్రోహంచేశారు. స్థానికసంస్థల నిధులను దొంగిలించి పట్టణాలు, పంచాయితీలను అభివృద్ధికి దూరంచేశారు.కనీసం డ్రైనేజీల్లో పూడిక తీయలేని పరిస్థితుల్లో మున్సిపాలిటీలు ఉన్నాయి. టీడీపీ అధికారంలోకి వచ్చిన స్థానికసంస్థలను ఆర్థికంగా పరిపుష్టం చేసి మౌలికసదుపాయాలు కల్పిస్తాం.పేదల ఆకలితీర్చే అన్నక్యాంటీన్లను పునరుద్ధరిస్తాం. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ కార్పొరేషన్లకు దామాషా పద్ధతిలో నిధులిచ్చి ఆర్థికంగా చేయూతనిస్తాం.

# రూ. 35 వేల కోట్ల పెద్దిరెడ్డి దోపిడీ జగన్‌రెడ్డికి తెలియదా

## కమీషన్లు ముడుతున్నాయని స్పందించడం లేదా?

- తోటి మంత్రి చేస్తున్న చీకటిపనులు ముఖ్యమంత్రికి తెలియకుండా ఉంటాయా?
- పెద్దిరెడ్డికి భయపడి జగన్‌రెడ్డి, సజ్జల స్పందించడం లేదా
- తాడేపల్లి ప్యాలెస్‌కు వాటా అందుతోందని ఉపేక్షిస్తున్నారా?
- నిలదీసిన టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి



అమరావతి (చైతన్యరథం): పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరులోనే పెద్దరికం ఉందని, ఆయన పనులు మాత్రం చాలా అధమంగా ఉన్నాయని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి విమర్శించారు. మంత్రి పెద్దిరెడ్డి, అయన కొడుకు మిథున్ రెడ్డి చేస్తున్న దోపిడీ తార స్థాయికి చేరిందని, నాలుగేళ్లలో రూ.35 వేల కోట్ల వరకు దోచేశారని జీవీ రెడ్డి ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వైసీపీ నేతలే పెద్దిరెడ్డి అవినీతి, అగడాలపై అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. ల్యాండ్, శాండ్, మైనింగ్ మాఫియా, కన్ స్ట్రక్షన్, మద్యం వ్యాపారాలతో పెద్దిరెడ్డి యధేచ్ఛగా దోపిడీ సాగిస్తున్నారు. ఎదిరించేవారిని బెదిరిస్తూ, తప్పుడు కేసులతో వేధించి, దారికి తెచ్చుకొని పెద్దిరెడ్డి తన అవినీతి, అక్రమాలను ఎదురులేకుండా కొనసాగిస్తున్నారు. పెద్దిరెడ్డి ఆగడాలు, అవినీతి గురించి ముఖ్యమంత్రికి తెలియదనుకోవడం పిచ్చితనమే. సొంతపార్టీ నేతలే పెద్దిరెడ్డి దోపిడీపై మాట్లాడుతుంటే, తన క్యాబినెట్ సహచరుడు చేస్తున్న చీకటి పనులు జగన్ రెడ్డికి తెలియకుండా ఉంటాయా? తాడేపల్లి ప్యాలెస్‌కు వాటాలు ముట్టచెబుతూ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రిని కూడా లెక్కచేయకుండా ఈ స్థాయిలో దోపిడీ చేస్తున్నారు. పెద్దిరెడ్డికి భయపడి జగన్‌రెడ్డి, సజ్జల స్పందించడం లేదా, తాడేపల్లి ప్యాలెస్‌కు వాటా అందుతోందని ఉపేక్షిస్తున్నారా? ముఖ్యమంత్రి నుంచి కిందిస్థాయి అధికారి వరకు ఎవరూ పెద్దిరెడ్డిని ప్రశ్నించే పరిస్థితి లేదని జీవీ రెడ్డి అన్నారు.

**అడ్డూ, అదుపు లేకుండా శాండ్ మాఫియా, అక్రమ మైనింగ్**

శాండ్ మాఫియాతో వేలకోట్లు దోచుకుంటున్న పెద్దిరెడ్డి, రోజుకి 4 వందల నుంచి 5 వందల లారీల ఇసుకను పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారని జీవీ రెడ్డి తెలిపారు. టీడీపీ ప్రభుత్వం ఉచితంగా అందించిన ఇసుకను పెద్దిరెడ్డి లాంటి వైసీపీ నేతలు తమ వ్యాపార వనరుగా మార్చుకున్నారు. మైనింగ్ మాఫియాతో సహజ సంపదను కొల్లగొడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటినుంచీ పెద్దిరెడ్డి ఇలాఖాలో అక్రమ మైనింగ్ అడ్డు లేకుండా సాగుతోంది. ప్రజల, ప్రభుత్వ ఆస్తిని మంత్రిగా ఉన్న వ్యక్తి ఇలా దోచేస్తుంటే, ముఖ్యమంత్రి స్పందించరా అని జీవీ రెడ్డి ప్రశ్నించారు.

**కన్‌స్ట్రక్షన్ సంస్థ ముసుగులో ప్రభుత్వసొమ్ము కొల్లగొడుతున్నారు**

నిర్మాణరంగం (కన్‌స్ట్రక్షన్) ముసుగులో పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ సంస్థను ఏర్పాటు చేసి, దానికి అనుబంధంగా చిన్నాచితకా 61 కంపెనీలు పెద్దిరెడ్డి సృష్టించారని జీవీ రెడ్డి చెప్పారు. బినామీలు, బంధువుల్ని డైరెక్టర్లుగా పెట్టి, ప్రభుత్వ కాంట్రాక్టుల్ని చేజిక్కించుకొని, నాసిరకంగా పనులచేస్తూ, బిల్లులు చేసుకుంటున్నారు. పుంగనూరు సమీపంలోని అవులపల్లి, తంబళ్లపల్లి, నేతికుట్టపల్లి రిజర్వాయర్ల నిర్మాణంపై ఎన్జీటీ రూ.100 కోట్ల జరిమానా వేసిందంటే దానికి కారణం పెద్దిరెడ్డి కంపెనీ చేసిన పనులే. ఆ రిజర్వాయర్లకు ఎన్జీటీ అనుమతులు లేకపోయినా పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ పనులు చేపట్టింది. డబ్బుల కోసం పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ అడ్డగోలుగా పనులు చేపడితే, ఎన్జీటీ వేసిన రూ.100 కోట్ల జరిమానాను ప్రభుత్వం చెల్లించింది. కాంట్రాక్ట్ సంస్థ కట్టాల్సిన సొమ్ముని ప్రభుత్వం కట్టడమేంటి? ప్రజల సొమ్ముని ఇలా తన మంత్రి కంపెనీకి దోచిపెట్టడం ముఖ్యమంత్రికి ఎంతవరకు సబబని జీవీ రెడ్డి ప్రశ్నించారు.

**నాసిరకం మద్యం అమ్మకాలు**

రాయలసీమలోని ఒక ప్రముఖ డిస్టిలరీని చేజిక్కించుకున్న పెద్దిరెడ్డి, అక్కడ తయారయ్యే నాసిరకం మద్యాన్ని అధికధరకు విక్రయిస్తూ, వేలకోట్లు దోచేస్తున్నారని జీవీ రెడ్డి ఆరోపించారు. ఒక క్వార్టర్ సీసా మద్యం తయారీతో కలిపి రూ.12లు పడుతుంటే, దాన్ని బయట రూ.100 నుంచి రూ.200 వరకు విక్రయిస్తున్నారు. ముఖ్యమంత్రికి తెలియకుండా పెద్దిరెడ్డి మద్యం వ్యాపారం చేస్తున్నారంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు.

**పెద్దిరెడ్డిని ముఖ్యమంత్రి ఎందుకు ఉపేక్షిస్తున్నారు?**

భూ కబ్జాలు, ఇసుక దోపిడీ, మైనింగ్ మాఫియా, కన్‌స్ట్రక్షన్, మద్యం వ్యాపారాలతోనే పెద్దిరెడ్డి ఈ నాలుగేళ్లలో రూ.35వేల కోట్లు కొల్లగొడితే, ఇతర మార్గాల్లో ఎంత దోచేసి ఉంటారని జీవీ రెడ్డి నిలదీశారు? ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన సొమ్ము అడ్డదారిలో తన ఖజానాకు చేర్చుకుంటున్న పెద్దిరెడ్డిని ముఖ్యమంత్రి ఎందుకు ఉపేక్షిస్తున్నారు? ప్రభుత్వ ఆస్తులు, భూములు అమ్ముతూ, ప్రజలపై పన్నుల భారం వేస్తున్న ముఖ్యమంత్రి, సొంతపార్టీ నేతలు, మంత్రుల దోపిడీని ఎందుకు కట్టడి చేయడం లేదు? పెద్దిరెడ్డి దోపిడీని జగన్ అరికట్టి ఉంటే, ప్రజలపై చెత్తపన్ను వేయాల్సిన పరిస్థితి వచ్చేదా? అధిక ధరకు పెట్రోల్ డీజిల్ అమ్మాల్సిన దుస్థితి వచ్చేదా? ఇతర రాష్ట్రాలు జగన్మోహన్ రెడ్డి కంటే మెరుగ్గా సంక్షేమ పథకాలు అందిస్తూ, అభివృద్ధి చేస్తున్నాయి. కానీ జగన్ ఒక్కడే అప్పులు తెస్తూ, అత్తెసరు సంక్షేమ పథకాలు అమలుచేస్తూ, దోచుకోవడానికి తనపార్టీవారికి లైసెన్స్ ఇచ్చారు. మంత్రి పెద్దిరెడ్డి దోపిడీపై ముఖ్యమంత్రి, ప్రభుత్వ సలహాదారు సజ్జల ఏం సమాధానం చెబుతారు? సొంత పార్టీ వారికి కనిపించిన పెద్దిరెడ్డి దోపిడీ, జగన్ రెడ్డికి, సజ్జలకు కనిపించకపోవడం సిగ్గుచేటు. మంత్రులు, వైసీపీ నేతల్ని దోచుకోవడానికి రాష్ట్రంపై వదిలేసిన జగన్ రెడ్డి, మరో పక్క పన్నులు వేస్తూ, ఛార్జీలు పెంచుతూ, ఎందుకు తమను దోచుకుంటున్నారో ప్రజలు కూడా ఆలోచించాలి. మంత్రులందరూ పెద్దిరెడ్డి బాటలోనే నడుస్తున్నారు. వారివారి నియోజకవర్గాల్లో ఎవరికివారు అవినీతి, దోపిడీలో పోటీ పడుతున్నారు. కర్ణాటకలో గతంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 40 శాతం కమీషన్లు తీసుకుందని విన్నాం... కానీ ఏపీ ప్రభుత్వం 50శాతం కమీషన్లు తీసుకునే ప్రభుత్వంగా ఖ్యాతి పొందిందని జీవీ రెడ్డి విమర్శించారు.

# జగన్ స్వగ్రామంలో టీడీపీ అధినేతకు ఘన స్వాగతం





పులివెందుల (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్వగ్రామం బలపనూరులో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడుకు ఘన స్వాగతం లభించింది. ఇక్కడి చీనీ రైతులు ఆయనకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. పులివెందులలోనూ చంద్రబాబుకు భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ పర్యటన సందర్భంగా సింహాద్రిపురంలో పులివెందుల టీడీపీ ఇంఛార్జ్ బీటెక్ రవి ఇంటికి అధినేత వెళ్లారు. అనంతరం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఇంటికి వెళ్లిన ఆయన ఆయా కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. అధినేత తమ ఇంటికి రావడంతో నేతలు ఆనందంలో మునిగిపోయారు.

# వైనాట్ పులివెందుల అనేలా చంద్రబాబు సభ: బీటెక్ రవి





పులివెందుల (చైతన్యరథం): గతానికీ, ఇప్పటికీ పులివెందుల ప్రజల్లో చాలా మార్పు వచ్చిందని పార్టీ అధినేత చంద్రబాబునాయుడికి చెప్పామని టీడీపీ నాయకుడు బీటెక్ రవి తెలిపారు. బుదవారం పులివెందులో చంద్రబాబు సభకు హాజరైన అశేష జనసందోహాన్ని చూస్తుంటే తప్పకుండా ఈ సారి పులివెందులలో గెలుస్తామనే నమ్మకం కలుగుతోంది. ఈ సభ చూసి వైనాట్ పులివెందుల అని గట్టిగా అంటున్నామన్నారు. టీడీపీ హయాంలో పులివెందులకు జీడిపల్లి నుంచి నీరు ఇచ్చాము. చేసిన మేలు గుర్తుంచుకునే చీనీ రైతులు చంద్రబాబుకు ఘనంగా స్వాగతం పలికారు. డ్రిప్ పరికరాల గురించి రైతులు అడిగితే జగన్ రెడ్డి చులకనగా మాట్లాడదారు. అరటిపంటకు బీమా కల్పించలేని నేతను మనం ఎన్నుకున్నాం. ధరల స్థిరీకరణ నిధి ఏమైందో జగన్ సమాధానం చెప్పాలి. కరోనా సమయంలో అరటి రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. టీడీపీకి ఒక్క అవకాశమిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం. వివేకా హత్య కేసులో టీడీపీ నేతలపై నిష్కారణంగా నిందలు వేశారని రవి అన్నారు.

## శంకుస్థాపనలే తప్ప

# ఒక్క ప్రారంభోత్సమైనా చేశారా.. జగన్ రెడ్డిగారూ!

**ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తూ మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు ట్వీట్**



విశాఖ (చైతన్యరథం): ఈ నాలుగున్నరేళ్లలో ఎప్పుడూ శంకుస్థాపనలే తప్ప ఒక్క ప్రారంభోత్సవమైనా చేశారా? జగన్మోహన్ రెడ్డిగారూ... అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు. బుధవారం ట్విట్టర్ వేదికగా వైసీపీ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఎప్పుడూ శంకుస్థాపనలే కానీ ఈ నాలుగున్నరేళ్లలో ఏ ఒక్క ప్రారంభోత్సవమైనా చేశారా జగన్మోహన్ రెడ్డి గారు? ఈ నాలుగున్నారేళ్లలో కొత్తగా వచ్చిన కంపెనీ ఒక్కటీ లేదు. ఒప్పందం చేసుకున్న కంపెనీలు రివర్స్ పాలనతో పక్క రాష్ట్రాలకి వలస వెళ్లి పోయాయ్.. ఇక ఉద్యోగాలేమొస్తాయి? ఆదాయం ఏం వస్తుంది? అయినా ఏముందిలే అప్పులు చేసి బ్రతికేయగలరూ కదా...! మీరు ముఖ్యమంత్రి అయ్యాక అప్పు చెయ్యని నెల.. ఆర్బీఐ వద్ద సెక్యూరిటీలు తాకట్టు పెట్టని మంగళవారం ఒకటి కూడా లేదు కదా..! ఎన్నికలు సమీపిస్తుండటంతో చివరి సంవత్సరంలో హడావుడిగా నిన్న విశాఖపట్నంలో ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన దగ్గర నుంచి చూస్తే... ఈ సంవత్సరం మే 3న భోగాపురం విమానాశ్రయం, అదానీ డేటా సెంటర్‌కు శంకుస్థాపన, ఇదే సంవత్సరం మే 22న మచిలీపట్నం పోర్టుకు శంకుస్థాపన, ఇదే సంవత్సరం ఫిబ్రవరి 15న కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన, గత సంవత్సరం జులై 20న రామాయపట్నం పోర్టుకు శంకుస్థాపన, ఇలా ప్రతి కార్యక్రమం కూడా శంకుస్థాపన పేరిట ప్రజలను మభ్యపెడుతూ వారిని మోసం చేస్తూనే ఉన్నారు' అని ధ్వజమెత్తారు. టీడీపీ అధినేత చంద్రబాబు శంకుస్థాపన చేసి... ప్రాజెక్టు పనులు ప్రారంభించిన వాటికి కూడా మీరు రెండోసారి శంకుస్థాపన పేరుతో హడావుడి చేశారని, ఆ రోజు తెచ్చిన పలుగు, పార, తట్ట కూడా అక్కడే వదిలేసి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. ఈ రోజుకీ మీరు శంకుస్థాపన చేసిన ఏ ఒక్కచోట చిన్న ఇటుక కూడా వెయ్యలేదన్నారు. మడమ తిప్పడం.. మాట తప్పడం మా ఇంటావంటా లేదని, విశ్వసనీయత అనే పదానికి నేను పేటెంట్ అని చెప్పుకుని తిరుగుతున్నారని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిమ్మల్ని సూటిగా అడుగుతున్నానని, మీకు నిజంగా చిత్తశుద్ధి కానీ, ధైర్యం కానీ ఉంటే మీరు అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నారేళ్లలో ఏ ఒక్క చిన్న ప్రాజెక్టైనా పూర్తి చేసి ప్రారంభించామని మీరు.. మీ నాయకులు నిర్భయంగా ఆధారాలతో ప్రజలకు చూపించగలరా? అని నిలదీశారు.

# సర్కార్ స్థలాలు కాజేస్తున్న వైసీపీ నేతలు

## - మండిపడ్డ అచ్చెన్నాయుడు -

టెక్కలి (చైతన్యరథం): నేను ఎంఎల్ఎ కాకముందు టెక్కలి ఎంఎల్ఎ అయిన అనంతరం టెక్కలి నియోజకవర్గాన్ని పోల్చి చూడాలని, తేడా మీరే స్పష్టంగా తెలుస్తుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి శాశనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం టెక్కలి టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. "అభివృద్ధి చెయ్యాలన్నా.. ప్రభుత్వ స్థలాలు అవసరం. నేను 2014లో టెక్కలి ఎంఎల్ఎగా ప్రమాణస్వీకారం చేశాక మొట్టమొదట చేసిన పని టెక్కలి పట్టణంలో ప్రభుత్వ స్థలాలేవో గుర్తించడం, ఆ తరువాత అవి కబ్జాలకు గురికాకుండా కాపాడి, మరికొన్నింటిని పూర్తిగా ప్రభుత్వ అధీనంలోకి తెచ్చుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో టెక్కలి పట్టణంలో మొత్తంగా ప్రభుత్వ స్థలాలన్ని అన్యాక్రాంతం అయ్యాయని... తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కాపాడుకున్న ప్రభుత్వ స్థలాలన్నీ ఈరోజు రెక్కలొచ్చి ఎగిరిపోయాయన్నారు. ఇవాళ ప్రభుత్వ స్థలాలు కాజేయడానికి, అక్రమార్కులకు ఏ అధికారులు సహకరించారో, వారందరినీ గుర్తుపెట్టుకుంటాం.. టీడీపీ ప్రభుత్వం రాగానే వారందరికీ శిక్షలు ఖరారు చేస్తాం.. ఇది తథ్యం.. మరో 6 నెలల్లో ప్రభుత్వం మారుతుంది.. ఈలోపు అయా ప్రతి. ప్రభుత్వ స్థలాల్లో ఎవరు ఏ నిర్మాణాలు కట్టినా, వాటిని కూల్చేస్తామని చెబుతున్నాను... ఆ స్థలాలను తిరిగి ప్రభుత్వ అధీనంలోకి తెచ్చుకుంటాం. ఇది తప్పదు.. జరిగి తీరుతుంది..."అంటూ అచ్చెన్నాయుడు హెచ్చరించారు.



## ఏపీలో అన్ని అసెంబ్లీ సీట్లకు రిటర్నింగ్ అధికారుల నియామకం




అమరావతి (చైతన్యరథం): ఏపీలో 2024 ఎన్నికలకు ఏపీలో తొలి అంకం ప్రారంభమయింది. రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ సీట్లకు రిటర్నింగ్ అధికారులను నియమించారు. 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను (ఆర్ఓ) నియమిస్తూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా బుధవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్‌కుమార్ ఆదేశాలతో 175 నియోజకవర్గాలకు ఆర్ఓల నియమించారు. ఈ గెజిట్ నోటిఫికేషన్ జారీతో 2024 ఎన్నికలకు ఏపీలో తొలి అంకం ప్రారంభమైంది.

# టీడీపీతోనే భవిష్యత్తుకు గ్యారంటీ

**- ఇంటింటా కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి**

**- టీడీపీలో చేరిన వైసీపీ వర్గాలు**



పలమనేరు (చైతన్యరథం) రాష్ట్రాన్ని గాడిన పెట్టాలన్నా.. అన్ని వర్గాలకు సమానంగా సంక్షేమ ఫలాలు అందివ్వాలన్నా తిరిగి చంద్రబాబు సీఎం కావాలని మాజీ మంత్రి అమరనాథరెడ్డి అన్నారు. టీడీపీతోనే భవిష్యత్తుకు గ్యారంటీ అని పేర్కొన్నారు. వి.కోట మండలం ఓగు పంచాయతీలో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ఆడపడుచుల కోసం మహిళా శక్తి, భవిష్యత్తుకు గ్యారంటీ లాంటి పథకాలను టీడీపీ ఇప్పటికే ప్రకటించిందని ఆయన గుర్తుచేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, సిలెండర్లు ఇంటింటికీ మంచినీటి కొళాయి, అన్నదాతకు ఏటా రూ. 20వేల ఆర్థిక సాయం, ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అంతమందికీ ఏడాదికి రూ.15వేలు, 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500, నిరుద్యోగ యువతకు రూ.3వేల భృతి వంటి పథకాలను అందిస్తామని ప్రజలకు వివరించారు. బీసీలకోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకోస్తామన్నారు. పేదలకు రెట్టింపు ఆదాయం సమకూర్చి పూర్‌లు రిచ్‌గా తీర్చుదిద్దుతామన్నారు. గత ఎన్నికల్లో ఆచరణ సాధ్యంకాని హామీలిచ్చి వైసీపీ ప్రజలను మోసం చేసిందన్నారు. కాగా, ఈ ఐదు రోజులపాటు ఆయన పలు గ్రామాల్లో పర్యటిస్తూ.. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని అడిగారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, కార్యదర్శి ఈశ్వర్, ఏఎంసీ మాజీ చైర్మన్ రామచంద్రనాయుడు, జిల్లా అధికార ప్రతినిధి రాంబాబు, తెలుగు యువత మండల అధ్యక్షుడు ధీరజ్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి శబరీష్, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఉమ్మర్, రుహుల్లా, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి

**- గూడూరులో తెలుగు మహిళల ప్రచారం -**

గూడూరు (చైతన్యరథం): భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పేదలకు ఎంతో మేలు చేస్తాయని టీడీపీ నేతలు పేర్కొన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా మహాశక్తి అనే కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి అన్నారు. కోట మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమరెడ్డి సూచనలతో చేపట్టిన మహాశక్తి కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీ అధికారంలో వచ్చిన వెంటనే చేపట్టబోయే పథకాలను వివరించారు.

# ఓటమి భయంతోనే టీడీపీ నేతలపై అక్రమ కేసులు

**- కాకాణి గోవర్ధన్ రెడ్డిపై మండిపడ్డ సోమిరెడ్డి -**

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరుజిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరాచకాలకు అంతులేకుండా పోయిందని.. మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. వెంకటాచలం మండలం గుడ్లూరువారిపాలెం టీడీపీ నాయకుడు ఈపూరు సుబ్బారెడ్డిని అక్రమంగా అరెస్టు చేయించారని ధ్వజమెత్తారు. సొంత నిధులతో గ్రామంలో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రయత్నిస్తే దుర్మార్గంగా అరెస్టు చేస్తారా అని పోలీసులను నిలదీశారు. సర్వేపల్లిలో నారా లోకేశ్ యువగళం పాదయాత్ర సూపర్ సక్సెస్ అయినప్పటి నుంచి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నిరాశతో ఉన్నారని అన్నారు. ఓటమి భయంతో టీడీపీ నేతలపై వరుసగా అక్రమ కేసులు.. కక్ష సాధింపులు చేపట్టారని అన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డితో పాటు టీడీపీ నాయకులు భారీగా పోలీస్ స్టేషన్కు తరలి వచ్చారు. కుళాయి పైప్ లైన్ తీయిస్తున్నాడని సచివాలయం ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అక్రమ కేసు బనాయించారని టీడీపీ నాయకులు పోలీసులను నిలదీశారు. పోలీస్ స్టేషన్ ముందే టీడీపీ నాయకులు బైఠాయించారు. సుబ్బారెడ్డిని విడుదల చేయాలంటూ అర్ధరాత్రి వరకు నిరసన తెలిపారు.



# మహాశక్తితో మహిళలకు ఆర్థిక భరోసా

**మహాశక్తి చైతన్య రథయాత్రను ప్రారంభించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



నెల్లూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన మహాశక్తి పథకాల ద్వారా మహిళలకు పూర్తిస్థాయి ఆర్థిక భరోసా లభిస్తుందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాళెం గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ సందర్భంగా మహాశక్తి ద్వారా అమలు చేయనున్న పథకాలపై మహిళలకు అవగాహన కల్పించారు. పార్టీ అధినేత చంద్రబాబు మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన తల్లికి వందనం ద్వారా ఇంట్లో ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు, 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 అందజేస్తామన్నారు. దీపం పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటివి మేలు చేకూర్చే పథకాలు అన్నారు. వైసీపీ అధికారంలోకి రాకముందు ధరలు ఏవిధంగా ఉన్నాయి? ఇప్పుడు ఏవిధంగా ఉన్నాయో ప్రజలు ఆలోచించాలన్నారు. ఒక చాన్స్ పేరుతో గద్దెనెక్కిన జగన్ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా చేసారని ఆరోపించారు. రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నానని... వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబును, ఎమ్మెల్యేగా తనని గెలిపించాలని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మరియు మాజీ మునిసిపల్ ఛైర్మెన్ తాళ్ళపాక అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనను అంతమొందించే శక్తిగా యువగళం

**పాదయాత్రలో పాల్గొని లోకేష్‌తో కలిసి నడిచిన మన్నవ మోహనకృష్ణ**

గుంటూరు (చైతన్యరథం): ప్రజా సమస్యలపై గళమెత్తిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ సంఘీభావం తెలిపారు. వినుకొండ నియోజకవర్గంలో కొనసాగుతున్న యువగళం పాదయాత్రలో పాల్గొన్న మోహనకృష్ణ యువనేత లోకేష్‌తో కలిసి నడిచారు. రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనను ప్రజలకు తెలియపరుస్తూ లోకేష్ యువగళం పాదయాత్ర ముందుకు సాగుతోం దన్నారు. 13 జిల్లాల నుంచి 24 జిల్లాలుగా ఏర్పడ్డ రాష్ట్రానికి రాజధాని లేకుండా, మూలాలను నాశనం చేసిన జగన్‌రెడ్డి పాలనను అంతముదిం చే శక్తిగా యువగళం యాత్రను ప్రజలు హర్షిస్తుర్షిస్తున్నారన్నారు. 173 రోజులుగా జరుగుతున్న పాదయాత్రలో లోకేశ్ రైతులు, రైతు కూలీలు, కార్మికులు, పేదల సమస్యలను తెలుసుకుంటూ... టీడీపీ అధికారంలోకి వస్తే ఏ విధంగా పరిష్కారం చేస్తామనే విషయాలను వివరిస్తూ ప్రజలకు అర్థమయ్యే విధంగా హామీ ఇస్తూ, ప్రజల్లో నమ్మకాన్ని, ఉత్సాహాన్ని నింపుతున్నారని మోహనకృష్ణ పేర్కొన్నారు.



# పింఛన్లపై నయ వంచన !

జగన్ ప్రభుత్వం ఒక పక్కన పెన్షన్లను పెద్ద ఎత్తున రద్దు చేస్తూ,మరో పక్క పెన్షన్లపై గొప్పలు చెప్పుకంటున్నది .సామాజిక పింఛన్లలో పెద్ద ఎత్తున కోత పెట్టి దాదాపు 6 లక్షల మంది పెన్షన్లు తొలగించి వారికి ఆదరువు దూరం చేసారు .అనర్హులను గుర్తించి పింఛన్లు తొలగించడంలో తప్పులేదు కానీ పింఛను అందుకోవడానికి అర్హత వున్నవారి పింఛన్లు ఏదో ఒక వంక తో తొలగించడం అంటే ప్రభుత్వానికి పేదల పట్ల ఎంత బాధ్యత వున్నదో అర్థం అవుతుంది. ప్రభుత్వం ప్రతి నెలా ఇస్తున్న కొద్దిపాటి మొత్తంతో వారి జీవనమంతా సాగిపోదు.వారికి కొంత మేర ఊరట మాత్రమే కలిగిస్తుంది. పిల్లల అదరణ లేక నిరాదరణకు గురవుతున్న తల్లి తండ్రులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ వారికి ఉపశమనం కలిగిస్తుంది.జీవిత చరమాంకంలో వృద్దులకు అర్థిక స్థోమత కల్పించాల్సిన ప్రభుత్వం పింఛన్లు తొలగించడం దారుణం.వృద్ధులకు అర్థిక భద్రత కల్పించడంతో పాటు మానసిక భరోసా ఇవ్వడం ఏంతో అవసరం. సొంత వాళ్ళ నిర్లక్ష్యం, ఒంటరితనం ఆలనా పాలనా లేని వృద్ధుల పరిస్థితి దుర్భరంగా వుంది. 2019 ఎన్నికల ముందు ప్రతిపక్షనేతగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన బలమైన హామీ అవ్వా తాతలకు ఇచ్చే పింఛను రూ 3000 పెంచుతాను హామీ ఇచ్చిన జగన్ అసలుకే ఎసరు పెట్టే విధంగా చర్యలు చేపడతారని పింఛను దారులు కూడా ఊహించలేదు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, కొందరు కళాకారులు. కరెంటు బిల్లు 300 యూనిట్లు వచ్చిందనో, రేషన్ కార్డులో పేర్లున్న వారిలో ఎవరో ఒకరికి ఆదాయం ఎక్కువగా ఉందనో, అనేక నిబంధనలు విధించి వృద్ధులను లబ్ధిదారుల జాబితా నుండి తొలగించారు. పోనీ ప్రభుత్వం పెట్టిన నిబంధనలు ఖచ్చితంగా అమలు అవుతున్నాయా అంటే అది లేదు.వైసిపి కి మద్దతు దారులుగా ఉన్నవారికి, పది ఎకరాలు పొలం వున్నాపెన్షన్లు ఇస్తున్నారు. వైసిపి వారికి మద్దతుగా నిలవని అనాధల పెన్షన్లను దారుణంగా తొలగించడం న్యాయమా? ఒక పక్కన సంక్షేమ ప్రభుత్వంగా గొప్పలు చెప్పుకొంటూ మరోపక్క రాజకీయ,వ్యక్తి గత కక్షలు వృద్దులుపై తీర్చుకోవడం సమర్థనీయం కాదు.

తెలుగుదేశం అధికారంలో వున్నప్పుడు ప్రజలకు చేకూర్చిన లబ్ధిపై తప్పుడు లెక్కలతో ప్రచారం చేస్తున్నారు.గత ప్రభుత్వం దిగిపోవడానికి 6 నెలల ముందు వరకు ఇచ్చిన పెన్షన్ల సంఖ్య కేవలం 39 లక్షలు మాత్రమే అని, తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోవడానికి రెండు నెలల ముందు వరకు ఇచ్చిన పెన్షన్ కేవలం రూ1000 మాత్రమే అని ఎన్నికలకు రెండు నెలల ముందు నుంచి మాత్రమే రూ.2వేలు ఇచ్చారు అని, ముఖ్యమంత్రి జగన్ మాట్లాడటం దారుణం. 2018 ఏప్రియల్ నుండి అక్టోబర్ వరకు ప్రతినెలా 42,66,729 మందికి పెన్షన్లు పంపిణీ చేసినట్లు 2018 నవంబర్ నుంచి 2019 మార్చి వరకు తెలుగుదేశం ప్రభుత్వం 51,66,732 పెన్షన్లు పంపిణి చేసిందని అసెంబ్లీ సాక్షిగా జగన్ ప్రభుత్వమే వెల్లడించింది,తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పెన్షన్ లబ్ధిదారుల సంఖ్యపై కూడా తాము తప్పుడు లెక్కలు చెప్పామని అసెంబ్లీ సాక్షిగా గ్రామీణాభివృద్ధి శాఖ అంగీకరించింది.2014లో అధికారంలోకి రాగానే చంద్రబాబు రూ.200 ఉన్నపెన్షన్ ఒకేసారి రూ.1000 కి పెంచారు. అంటే ఐదు రెట్లు పెంచారు .2019 జనవరి నుంచి దానిని తెలుగుదేశం ప్రభుత్వం రూ.2వేలు పెంచి రెట్టింపు చేసి లబ్ధిదారుల సంఖ్యను 54 లక్షలకు పెంచారు.కానీ వృద్ధుల,వికలాంగుల పెన్షన్లు ఒకేసారి రూ 3,000 కు పెంచుతానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారం లోకి వచ్చాక మొదటి సారి రూ.250, రెండవ సారి రూ.250, మూడున్నరేళ్ల తర్వాత మరో రూ 250 పెంచి పెన్షన్ రూ2,750 చేశారు. ఒకేసారి పెన్షన్ రూ 3000 ఇస్తానని చెప్పలేదని మాట తప్పారు. నేడు రూ.3,000 కు పెంచుతానని జగన్ హామీ ఇచ్చి మాట తప్పడం వల్ల ఇప్పటి వరకు ఒక్కో పెన్షన్ దారుడు రూ 33 వేలు నష్ట పోయినట్లు సమాచారం.

గత ప్రభుత్వ హయాంలో54 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వగా దానిని 39 లక్షల పెన్షన్లు మాత్రమే ఇచ్చారని పచ్చి అబద్దాలు చెప్పడం జగన్ ప్రభుత్వ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం.2019 మార్చి నాటికి ఎకనామిక్ సర్వే గణాంకాల ప్రకారం పెన్షన్ల సంఖ్య 54,28,247–అని వెల్లడైయింది. 2016-17 లో పెన్షన్ల సంఖ్య 45,39,678 కాగా 2018–19 లో 54,28,247 కి పెరిగింది. వైఎస్ రాజశేఖరరెడ్డి రూ 75 నుండి రూ 200 లకు పెంచగా చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రూ200 నుండి రూ 2000 లకు పెంచిన ఘనత చంద్రబాబుదే.2018– 19 లో తెలుగుదేశం ప్రభుత్వం పెన్షన్లకు ఖర్చు చేసింది రూ 8,234,62 కోట్లు అయితే రూ.4,000కోట్లు మాత్రమే అని అబద్దాలు చెబుతూ ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలి. తెలుగుదేశం హయాంలో రాష్ట్ర బడ్జెట్ చూస్తే రూ.1,41 లక్షల కోట్లు మాత్రమే కాగా,వైసీపీ హయాంలో బడ్జెట్ రూ 2,79 లక్షల కోట్లకు పెరిగింది. తెలుగుదేశం హయాంలో రాష్ట్ర అప్పులు ఏడాదికి సగటున రూ.30 వేల కోట్లు కాగా వైసిపి హయాంలో ఏడాదికి రూ.1,30 లక్షల కోట్లకు పెరిగాయి. రాష్ట్రంలో వైఎస్ ప్రభుత్వంలో వృద్ధులు, వితంతువులకు రూ.200, దివ్యాంగులకు రూ.500 పెన్షన్‌గా ఇచ్చేవారు.అది కూడా ఉమ్మడి రాష్ట్రంలో 39 లక్షల మందికి పంపిణీ చేసేవారు. 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం పెన్షన్ల పెంపుపై చేశారు. వృద్ధాప్య, వితంతువుల పెన్షన్లు రూ 200 నుండి రూ.1000కు, దివ్యాంగులకు రూ500 నుండి రూ.1500కు పెంచారు. అంచెలంచెలుగా పెన్షన్ల సంఖ్యను కూడా పెంచారు. 2019 నుండి వృద్ధులు, వితంతువులు, కల్లుగీత కార్మికులు, చేనేతలు, ఒంటరి మహిళలు, మత్స్యకారులు, ఏఆర్‌టీ పేషంట్లు, రూ.1000 నుంచి రూ.2000 వేలకు పెంచారు. 80 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లకు రూ.1500 నుంచి రూ.3వేలకు పెంచారు. కిడ్నీ పేషెంట్లకు రూ.2500 నుంచి రూ.3వేలకు పెంచారు. డప్పు కళాకారులకు రూ.3 వేలు, చర్మకారులకు రూ.2 వేలు పంపిణీ చేశారు. అంతేగాక వయోపరిమితి విషయంలో కూడా పలు వర్గాలకు మినహాయింపులు ఇచ్చారు. ఈ విధంగా చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయే వరకూ 54,28,247మందికి పంపిణీ చేసింది. కానీ వాస్తవాలు ఇలా ఉంటే జగన్ రెడ్డి పెన్షన్ల అమలు పై తప్పుడు ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తుంది. ప్రతినెలా మొదటి తేదీనే 90 శాతం పైగా ఇంటింటికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని డప్పు కొట్టుకొంటున్న ప్రభుత్వం ఈ నేలలో చతికిల పడింది. పెన్షన్లకు డబ్బులు సర్దుబాటు కాక పెన్షన్ల పంపిణి నిలిచిపోయింది. ఏడాదికి రెండు సార్లు జనవరి–జులై నెలలలో కొత్తవారికి పెన్షన్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కొత్త పింఛన్ల కోసం జనవరి నుంచి వృద్ధులు,వితంతువులు,వికలాంగులు దరకాస్తు చేసుకొన్నారు. రెండు నెలలు అయినా కొత్త పెన్షన్ రాకపోవడంతో లబ్ధి దారులు నిరాశ చెందుతున్నారు.

సంక్షేమానికే మా ప్రాధాన్యం అంటూ ఏయే పథకాలకు ఎంత ఖర్చు పెడుతున్నదీ కోట్లు ఖర్చు పెట్టి మరీ ప్రకటనలు ఇస్తున్నారు జగన్ రెడ్డి.కానీ పథకాల అమలు సమచారం అంతా దాచి పెడుతున్నారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన సామాజిక పెన్షన్ల వివరాలను అధికారిక వెబ్‌సైట్ల నుంచి తొలగించారు. ప్రభుత్వం అబద్దాలను ప్రచారం చేసుకునేందుకు వాస్తవాలను దాచిపెట్టేందుకు వెబ్‌సైట్లలో సమాచారాన్ని తొలగించారు. జగన్ అధికారిక సమావేశాల్లోను, వీడియో కాన్ఫరెన్స్‌ల్లోను పెన్షన్లపై స్వయంగా పదే పదే అబద్ధాలు చెబుతున్నారు. పెన్షన్లను ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తున్నప్పుడు సమాచారాన్ని గోప్యంగా ఉంచాల్సిన అవసరమేమిటి? గత ప్రభుత్వంలో పెన్షన్లకు సంబంధించి సెర్ప్ నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా వెబ్‌సైట్ అత్యంత పారదర్శకంగా ఉండేది. ఏ నెలలో ఎన్ని పెన్షన్లు మంజూరు చేశారు? ఎన్ని పెన్షన్లు పంపిణీ చేశారు? తదితర వివరాలతో పాటు ప్రతి అంశాన్ని ఆ వెబ్‌సైట్‌లో పొందుపరిచేవారు. లబ్ధిదారులు ఎంత పెన్షన్ పొందుతున్నారు? ఫలానా వారికి పెన్షన్ ఎందుకు రద్దయింది? వంటి వివరాలను ఆ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉండేది. కానీ జగన్ ప్రభుత్వం వచ్చాక కొంతకాలం పాటు వైఎస్సార్ పెన్షన్ కానుకగా పేరు మార్చి వెబ్‌సైట్ నిర్వహించారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లు, ప్రస్తుత ప్రభుత్వం ఇస్తున్నవి పోలుస్తూ పత్రికల్లో కథనాలు రావడంతో సమాచారాన్ని గోప్యంగా ఉంచడానికి వెబ్‌సైట్‌లో పూర్తి సమాచారాన్ని తొలగించారు. అంతేకాకుండా సంబంధిత కార్యాలయాల్లో ప్రభుత్వానికి సంబంధించిన సమాచారం సీఎం సొంత పత్రికకు తప్ప మిగతా వారికి అందకుండా చేశారు. పెన్షన్ల వివరాలు ఇతరులకు తెలిసే అవకాశం లేకుండా చేసి జగన్ పదే పదే పెన్షన్ల పై అబద్ధాలు చెబుతున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్ల ను తక్కువగా చూపిస్తూ, తమ ప్రభుత్వం ఎక్కువగా ఇచ్చినట్టు అబద్దాలు చెబుతూ రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారు. పెన్షన్ల పై జగన్ ప్రభుత్వం నయ వంచనకు పాల్పడుతుంది దీనిని ప్రజలు గమనించాలి.

## ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- అచ్చెన్న సమక్షంలో పార్టీలో చేరిన కాకినాడ వైసీపీ నేతలు -**



**టెక్కలి (చైతన్యరథం):** ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లడంతో పాటు సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మంగళవారం కోటబొమ్మాళి మండలం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. కోటబొమ్మాళి, టెక్కలి, నరసన్నపేట, సంతబొమ్మాళి మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తమ గ్రామాల సమస్యలను అచ్చెన్నకు వివరించారు. అనంతరం కాకినాడకు చెందిన వైసీపీ నాయకులు అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. కాకినాడ కార్పొరేషన్ 16వ డివిజన్ నాయకుడు కొనాడ ప్రకాష్‌తో పాటు మరికొంతమంది వైసీపీ నాయకులు, మత్స్యకార నాయకులు వారాది చంటి, అర్జాల రమణ తదితరులకు అచ్చెన్నాయుడు టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బోయిన రమేష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, వార్డు సభ్యులు గరికిన చిట్టిబాబు, పేర్ల కోదండరావు, గంగిరి నాగేశ్వరరావు, చింతపల్లి తాతారావు, కొనాడ రాము, గురుగుబెల్లి గోవింద్, కురుకు సింహాద్రి, కుందు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## నిధుల మళ్లింపు.. కేంద్రమంత్రికి సర్పంచుల సంఘం ఫిర్యాదు

**- పంచాయతీ నిధుల మళ్లింపుపై విచారణ జరిపించాలని డిమాండ్ -**



**అమరావతి (చైతన్యరథం):** ఆర్థిక సంఘం నిధుల మళ్లింపుపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర సర్పంచుల సంఘం కేంద్రానికి ఫిర్యాదు చేసింది. తెలుగుదేశం ఎంపీలు రామ్మోహన్ నాయుడు, కనకమేడల నేతృత్వంలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి కపిల్ పాటిల్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. సంతకాలు లేకుండా రూ. 8వేల 660 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వాడుకుందని ఫిర్యాదులో ప్రధానంగా పేర్కొన్నారు. 12వేల 998 పంచాయతీల్లో కరెంటు బిల్లుల పేరుతో నిధులు మళ్లించుకున్నారన్నారు. 14,15వ ఆర్థిక సంఘం నిధుల మళ్లింపుపై ఫిర్యాదు చేయడంతో పాటు.. నరేగా నిధులనూ రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోనివ్వట్లేదని తెలిపారు. గ్రామ సచివాలయాలను, వాలంటీర్లను తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని.. కేంద్రానికి అన్ని అంశాలు వివరించినట్లు సర్పంచుల సంఘం నేత వైవీబీ రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. సర్పంచుల విధులను, హక్కులను లాగేసుకుని.. ప్రభుత్వం ఉత్సవ విగ్రహాలను చేసిందని.. ఏపీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి అన్నారు. సర్పంచుల హక్కులను సాధించేవరకూ పోరాడతామని తెలిపారు.

## మహాశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు**



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): చింతలపూడి నియోజక వర్గం మహిళా అధ్యక్షురాలు చిలపరెడ్డి ఇంద్రాణి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కుక్కల మాధవరావు అధ్యక్షతన జంగారెడ్డిగూడెం మండలంలోని ప్రతీ గ్రామంలో "మహాశక్తితో భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమ నిర్వహణ కోసం మండల టీడీపీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు మాట్లాడుతూ... నేటి నుంచి 13వ తేదీ వరకు జంగారెడ్డిగూడెం రూరల్ మండలంలో ప్రతి గ్రామంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాల్లో ప్రధానంగా మహిళల కోసం నాలుగు పథకాలు ప్రకటించడం జరిగిందని, ప్రతి ఆడబిడ్డకు ప్రతినెలా 1500 రూపాయిలు నగదు, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ప్రతి తల్లికి వందనం, జిల్లా పరిధిలో ప్రతి మహిళకు ఉచిత రవాణా సౌకర్యం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచిత పంపిణీ వంటి పథకాలు మహిళలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడివాడలో వందలాదిమంది రైతులతో రోడ్డెక్కిన వెనిగండ్ల రాము

**- రైతులతో కలిసి గుడివాడ బైపాస్ రోడ్డు నుండి ఆర్డీవో కార్యాలయం వరకు పాదయాత్ర**

**- నష్టపోయిన రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్**



గుడివాడ (చైతన్యరథం): కృష్ణాజిల్లా గుడివాడలో వందలాదిమంది రైతులతో తెలుగుదేశంపార్టీ నాయకులు వెనిగండ్ల రాము రోడ్డెక్కారు. అకాల వర్షాలకు గుడివాడ నియోజకవర్గంలో ముంపు బారినపడి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ రైతుల పక్షాన ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందించే కార్యక్రమానికి వెనిగండ్ల పిలుపునిచ్చారు. దీంతో నియోజకవర్గ పరిధిలోని గుడ్లవల్లేరు, నందివాడ, గుడివాడ రూరల్ మండలాలకు చెందిన వందలాదిమంది రైతులు మంగళవారం గుడివాడ బైపాస్ రోడ్‌లోని వెనిగండ్ల కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడినుండి రైతులతో కలిసి ఆర్డీవో కార్యాలయానికి వెనిగండ్ల పాదయాత్రగా బయలుదేరారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని నినాదాలు చేస్తూ ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్డీవో పద్మావతిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా రైతుల కష్టాలను వెనిగండ్ల ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. పంట నష్టం అంచనాలకు సంబంధించి గ్రామాల్లో విఆర్వోలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పుస్తెలను తాకట్టుపెట్టి వ్యవసాయం చేస్తున్నామని, ముంపు బారిన పడి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కూడా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ... పంట పొలాలు ముంపునకు గురై రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. 15 రోజులు గడుస్తున్నా ఎవరూ స్పందించకపోవడం దారుణమన్నారు.

ప్రభుత్వ వైఫల్యం వల్లే రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు. గుడివాడ నియోజకవర్గంలో కాలువలు, డ్రైనేజీ వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. దాదాపు 15 గ్రామాల్లో పంట పొలాలు ఇంకా వరద నీటిలోనే మునిగి ఉన్నాయన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసే ప్రక్రియను ఇప్పటివరకు ప్రారంభించకపోవడం దారుణమన్నారు. కౌలు రైతులతో సహా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 15 వేల చొప్పున నష్టపరిహారాన్ని అందించాలన్నారు.

### యువగళం స్ఫూర్తితో..

# 2024 ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగుదాం

**- కార్యకర్తలకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపు**



అద్దంకి (చైతన్యరథం) : యువగళం స్ఫూర్తితో 2024 ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగుదామని, చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు పట్టుదలతో ప్రతి కార్యకర్త కృషి చేయాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సూచించారు. ఒంగోలులో నిర్వహించిన కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరిగిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర, బహిరంగసభ వ్యయప్రయాసలు కోర్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 17 రోజులు పాటు 220 కిలోమీటర్లు సాగిన యువగళం పాదయాత్ర సరికొత్త అధ్యాయానికి నాంది పలికిందని, ఆయా నియోజకవర్గాల్లో స్థానిక సమస్యలపై ప్రస్తావిస్తూ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టబోయే కార్యక్రమాల గురించి లోకేష్ ప్రజలకు వివరించారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లోని 'మహాశక్తి' పథకానికి సంబంధించిన వివరాలపై నియోజకవర్గంలోని మహిళలకు అవగాహన కల్పించేందుకు "మహాశక్తి చైతన్య యాత్ర" రథాన్ని మహిళా నేతలతో కలిసి ప్రారంభించారు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే కార్యక్రమాలను వివరించాలని ఎమ్మెల్యే సూచించారు. చంద్రబాబు నాయుడు సీఎం అయితే 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి క్రింద నెలకు 1500 రూపాయలు నేరుగా మీ ఇంటికే చేరుతాయని అన్నారు. తల్లికి వందనం పేరుతో చదువుకొనే ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15వేల రూపాయలు నేరుగా ఆ తల్లికే చేరేలా చూస్తామని తెలిపారు. దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు సిలెండర్లు ఇస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా కల్పిస్తామనే అంశాలను విస్తృతంగా పర్యటించి మహిళాలోకానికి వివరించాలని కోరారు.

**అధినేత పర్యటనను విజయవంతం చేయండి**

సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా ఆగస్టు10వ తేదీ వరకు టీడీపీ అధినేత ప్రాజెక్టులు సందర్శించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా 6వ తేదిన ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మ ప్రాజెక్టును చంద్రబాబు పరిశీలిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ/5 మండలాల పార్టీ అధ్యక్షులు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డోన్ నియోజకవర్గంలో చెరువులను సందర్శించిన మన్నే

**- టీడీపీ హయాంలో ఉములపాడు చెరువును 80% పనులు పూర్తి**

**- బుగ్గనకు సెల్ఫీ చాలెంజ్ చేసిన ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి**



డోన్ (చైతన్యరథం) : రైతులందరు బోర్లతోనే పంటలు పండిస్తారని అందుకోసం హంద్రీనీవా నీటితో 68 చెరువులు నింపే కార్యక్రమంలో ఉములపాడు చెరువు కూడా ఒకటని గత తెలుగుదేశంపార్టీ హయాములో పెద్దలు కె.ఇ.కృష్ణమూర్తి 80% పనిని పూర్తి చేశారని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు... సెల్ఫ్ చాలెంజ్ కార్యక్రమంలో భాగంగా డోన్ మండలం, ఉడుములపాడు చెరువును డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ... ఇక్కడి ఆర్థికశాఖమంత్రి బుగ్గన వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే చెరువులు నింపే కార్యక్రమం పనిని పూర్తి చేస్తానని చెప్పిన... కక్ష సాధింపు చర్యలో భాగంగా చెరువులు నింపే కార్యక్రమం చేయకుండా సొంత ఆదాయాల కోసం చెరువులకు కరకట్టలు నిర్మాణం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఉడుములపాడు చెరువుకు కరకట్టను సక్రమమైన పద్ధతిలో నిర్మించలేదని, వారికి ఇష్టం వచ్చినట్లు నిర్మించడాన్ని ప్రశ్నించారు. అధికారపార్టీ చెరువులు నింపే కార్యక్రమం పూర్తి చేయడం చేతకాకపోతే తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మిగతా పనిని పూర్తి చేస్తామని ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి సెల్ఫీ ద్వారా ఛాలెంజ్ విసిరారు. ఈ కార్యక్రమంలో డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ మెంబర్ మధుసూదన్ గౌడ్, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లి గోవిందు, సర్పంచ్ రామాంజనేయులు, మెట్ట మద్దయ్య,సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, చంద్ర ,తెలుగుయువత కమిటీ నాయకులు ప్రవీణ్ రెడ్డి, నాగేంద్ర, శీను,డాన్ శీను, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతికి పథకాల రూపకల్పన చేసిన తెలుగుదేశం

**- తుని మండలంలో యనమల దివ్యకు బ్రహ్మరథం**



తుని (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పేదల అభ్యున్నతికి అనేక పథకాలకు రూపకల్పన చేశామని తుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యనమల దివ్య రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు అన్నారు. తుని మండలం రాజుల కొత్తూరు ఎర్రకోనేరు గవరపేట రెల్లి కాలనీ గ్రామాల్లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు 'మీ ఇంటికి మీ దివ్య' మహాశక్తి యాత్రలకు విచ్చేసిన యనమల దివ్య కు ప్రజలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లిన దివ్య సామాన్యులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దివ్య మాట్లాడుతూ వైకాపా పాలనలో నిత్యవసరాల ధరలు చుక్కలు చూపిస్తున్నాయని ముఖ్యమంత్రి చేతగానితనం వల్ల అన్ని రకాల ధరలు ఆకాశాన్నంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల ఆయన మాట్లాడుతూ వైకాపాలలో ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి గట్టెక్కించేందుకు చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారంటీ కింద అనేక పథకాలను తీసుకురానున్నారన్నారు.

## మంగళగిరిలో నారా లోకేష్ సహకారంతో తోపుడు బండి అందజేత



మంగళగిరి (చైతన్యరథం) : మంగళగిరి పట్టణం 28 వ వార్డుకి చెందిన పఠాన్ జానీ పట్టణం పరిధిలో అద్దె బండిపై వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. సొంతగా బండిని అందజేయాలని నారా లోకేష్‌కి అర్జీ రూపంలో విన్నవించుకున్న పఠాన్ జానీకి జీవనోపాధి నిమిత్తం నారా లోకేష్ పంపిన తోపుడు బండిని స్థానిక టీడీపీ నేతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దామర్ల రాజు, మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారధి, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్,దిడ్ల సత్యానందం, కోపూరి రాంబాబు, మల్లవరపు వెంకట్, దార దాసు, గుత్తికొండ ధనుంజయ రావు, గాదె పిచ్చి రెడ్డి, ఎండీ ఇబ్రహీం, భూక్యా శ్రీను నాయక్, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ సంపత్, డిఆర్ఓ మోహన్ కుమార్ ఎన్టీఆర్ జిల్లాలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2024 కార్యక్రమం గురించి, నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రతినిధిగా హాజరైన లింగమనేని శివరామ ప్రసాద్

## ఉన్న ప్రాజెక్టుల గేట్లకు గ్రీజ్ పెట్టలేని మీరా... కొత్త ప్రాజెక్టులు కట్టేది..?

- నాలుగేళ్లలో ఏం చేశారో.. దమ్ముంటే దానికి సమాధానం చెప్పండి
- చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు పూర్తి.. దగ్గరుండి పర్యవేక్షిస్తున్న సునీత



రాప్తాడు (చైతన్యరథం) : రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులకు గ్రీజు సరిగా పెట్టలేని నాయకులు.. కొత్త ప్రాజెక్టులు కడుతామంటూ నాలుగేళ్లు కాలయాపన చేశారని మాజీ మంత్రి పరిటాల సునీత వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. నాలుగేళ్లుగా ఏం చేశారని ప్రశ్నిస్తే.. వంకరగా మాట్లాడుతూ సమాధానం దాటవేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు నేడు ఆత్మకూరు మండల కేంద్రానికి సమీపంలోని సింగనగుట్ట వద్ద పరిటాల రవీంద్ర సాగునీటి కాలువను, ఆగిపోయిన పంప్ హౌస్ పనులను పరిశీలించ నున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను సునీత పరిశీలించారు. నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలసి సింగనగుట్ట వద్ద జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు రిజర్వాయర్ వరకు కాలువ పనులు చేపట్టి, ఈ ప్రభుత్వంలో ఆపివేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నేడు ఉదయం ఇక్కడికి వచ్చి ఆగిపోయిన పనులను పరిశీలిస్తారని సునీత అన్నారు. అలాగే కాల్వ కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులతో, రైతులతో సమావేశం అవుతారన్నారు. టీడీపీ హయాంలో పేరూరు ప్రాజెక్టుకు నీరందించేందుకు చేపట్టిన పరిటాల రవీంద్ర సాగునీటి పథకం నాలుగేళ్ల క్రితం ఏ స్థానంలో ఉందో ఇప్పుడు అదే స్థానంలో ఉందన్నారు. ఈ పనుల్లో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. దీనికి సమాధానం చెప్పమంటే.. వైఎస్ అలా చేశాడు..ఇలా చేశాడంటూ కథలు చెబుతున్నారని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ హయాంలో జల యజ్ఞం పేరుతో దోచుకుంటే... చంద్రబాబు వచ్చాక అదే ప్రాజెక్టులను పూర్తి చేశారన్నారు. హంద్రీనీవా నీటిని జీడిపల్లి నుంచి గొల్లపల్లి వరకు తీసుకొచ్చి.. అలాగే కదిరి, చిత్తూరు జిల్లా వరకు కదిలించిన నేత చంద్రబాబు అన్నారు.

ఆ రోజు అన్ని పనులు జరిగాయి కాబట్టే.. రాప్తాడు, పెనుకొండ, ధర్మవరం, పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల వరకు నీరందా యన్నారు. అదే ఈ నాలుగేళ్లలో చిత్తశుద్ధిగా పని చేసి ఉంటే.. ఇటు అనంతపురం, చిత్తూరు జిల్లాలకు కూడా నీరందేదన్నారు. మీ హయాంలో ఏం చేశారో .. గత ఐదేళ్లలో మేము ఏం చేశామో లెక్కలతో సహా తీసుకొస్తాం.. చర్చకు మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఈ అంశాలన్నిటినీ చంద్రబాబు ప్రజల కు తెలియజేసేందుకు జిల్లాకు వస్తున్నారని సునీత వివరించారు.

## టీడీపీతోనే ప్రజలకు భరోసా

- సత్తెనపల్లిలో కన్నా లక్ష్మీనారాయణ ఇంటింటి ప్రచారం



సత్తెనపల్లి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు భరోసా ఉంటుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం త్రిపురాపురంలో భవిష్యత్తుకు భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఒక్క చాన్స్ పేరుతో అధికారం లోకి వచ్చిన వైసీపీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేసి అప్పులుపాలు చేశారన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టే సత్తా చంద్రబాబునాయుడుకే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించేందుకు ప్రజలు కూడా ఎదురు చూస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన మినీమ్యానిఫెస్టోతో వైసీపీలో ఆందోళన మొదలైందన్నారు. టీడీపీ మ్యానిఫెస్టోలోని హామీలన్నీ ప్రజల్లోకి వెళ్లిపోవడంతో వైసీపీ నాయకులు కంగారు పడుతున్నార న్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఇచ్చే బాధ్యత చంద్రబాబుదేనని కన్నా వ్యాఖ్యానించారు.

### టీడీపీ ప్రభుత్వంలోనే...

# మహిళలు ఆత్మాభిమానంతో జీవించేది

- మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు



రాజోలు (చైతన్యరథం): రాష్ట్రంలో మహిళలు ఆత్మాభిమానంతో జీవించేది తెలుగుదేశం ప్రభుత్వం లోనే అని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. పొన్నమండ గ్రామంలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహన రావులు పాల్గొనగా నియోజకవర్గ మహిళల ఆధ్వర్యం లో ఇంటి ఇంటికి తిరుగుతూ మహాశక్తి పథకాల కర పత్రాలను అందజేస్తూ వైస్సార్సీపీ ప్రభుత్వ దుర్మార్గాలకు ప్రజలకు తెలియజేసినారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడు తూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం జరిగిన తరువాత అధికారంలోకి వచ్చిన వెంటనే స్వర్గీయ అన్న ఎన్టీఆర్ మహిళలకు తండ్రి ఆస్తిలో సమాన హక్కులు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయంతో మొదలైన మహిళల ఆత్మాభిమానం, తరువాత కాలంలో చంద్రబాబు నాయుడు మహిళలకు రక్షణ చట్టాలు ఏర్పాటు చేస్తూ, చట్ట సభల్లో రిజర్వేషన్లు ఇచ్చి వారి ఆత్మాభిమానాన్ని తార స్థాయికి తీసుకు వెళ్లారని ఆయన అన్నారు. తదుపరి కాలంలో వారిలో ఆర్థికంగా పురోభివృద్ధి చెయ్యాలనే దృఢ సంకల్పంతో డ్వాక్రా గ్రూప్ లను ఏర్పాటు చేసి వారిలో మరింత ఆత్మాభిమానాన్ని పెంచుతూ ముందుకు నడిపించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. అటువంటి ఆత్మాభిమానంతో జీవించిన మహిళలు ఈనాడు ఈ రాక్షస ప్రభుత్వంలో దాడులకు గురై ఆత్మాభి మానంతో తిరగకుండా భయం గుప్పెట్లో జీవించే పరిస్థితి రాష్టంలో మహిళలకు వచ్చిందని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. ఈ కార్యక్రమం లో గుబ్బల శ్రీనివాస్, దాకే ఏడుకొండలు, కదలి అబ్బు, సాగి పాపయ్యరాజు, శ్రీనివాస్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లి ప్యాలెస్‌కు త్వరలోనే తాళాలు

- వైకాపా పాలనలో ఏ వర్గంవారూ సంతోషంగా లేరు: ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): యువగళమే.. ప్రజాఉప్పెనలా మారి వైసీపీ ప్రభుత్వాన్ని అంతమొందిస్తుందని.. త్వరలోనే తాడేపల్లి ప్యాలెస్‌కు తాళాలు పడతాయని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఒక్క అవకాశమంటూ గత ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్న జగన్ సీఎం అవ్వగానే మోసం చేశారని ప్రత్తిపాటి మండిపడ్డారు. రెండు చేతులతో ఓట్లేసి గెలిపించి ఏరికోరి తెచ్చుకున్న జగన్ ఏలుబడిలో ఉద్యోగులకు శోకమే మిగిలిందని ప్రత్తిపాటి అన్నారు. పల్నాడు జిల్లాలో రెండో రోజు జరిగిన లోకేశ్ యువగళం పాదయాత్రలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. వినుకొండలో ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడుతూ రాత్రింబవళు కాపలాకాసే పోలీసులనూ వదలకుండా జగన్ మోసం చేశారని తెలిపారు. పోలీసు సిబ్బంది అలవెన్స్‌ల్లో కోత విధించిన ఏకైక సీఎం జగనే అని... అలవెన్స్‌ల్లో కోత విధిస్తూ జీవో 79 జారీ చేయడం దుర్మార్గమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. సీఎం వద్ద భద్రతా విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి కూడా కోత పెట్టడం చాలా దారుణమని అన్నారు. పోలీసుల సొమ్మును జగన్ ప్రభుత్వం దోచుకుందని.. గతంలో కూడా పోలీసులు దాచుకున్న రూ.800 కోట్ల పీఎఫ్‌ను మళ్లించారని ప్రత్తిపాటి విమర్శించారు. పోలీసులకు వారాంతపు సెలవు విధానాన్ని రద్దు చేశారని.. ఏడాదికి 6,500 చొప్పున పోలీసు ఉద్యోగాల్ని భర్తీ చేస్తామని మోసం చేశారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మోసంపై పోలీసు అసోసియేషన్ ప్రతినిధులు ఎందుకు మాట్లాడటం లేదని... ఇవన్నీ పోలీసులను మోసం చేయడం కాదా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పోలీసుల సొమ్మును వైసీపీ సర్కారు దోచుకుంటుంటే.. దాని గురించి మాట్లాడరని.. టీడీపీ వాళ్లపై మాత్రం విరుచుకుపడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉండాలంటే చంద్రబాబు సీఎం కావాలి : బడేటి చంటి

ఏలూరు (చైతన్యరథం) : అనుభవజ్ఞుడైన పాలకుడు లేని లోటు రాష్ట్రంలో స్పష్టంగా కనిపిస్తోందని, రానున్న ఎన్నికల్లో అనుభ వజ్ఞులైన టిడిపి అధినేత చంద్రబాబును ముఖ్య మంత్రిగా చేస్తేనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు కొత్తపేట వాటర్ ట్యాంక్ వద్ద నుంచి టిడిపి చేపట్టిన మహాశక్తి ప్రచార యాత్ర ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బడేటి చంటి మహిళలతో సభ నిర్వహించి టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వం ప్రజలను ఏవిధంగా మోసగిస్తుందో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పాలనలోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని, ముఖ్యంగా మహిళలకు బంగారు భవిష్యత్తు కావాలంటే టిడిపిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలను నయ వంచన చేస్తూ రాష్ట్రాన్ని దివాలా దిశగా తీసుకువెళ్లారని, వైసిపి ప్రభుత్వ రాక్షస పాలనలో రాష్ట్రంలోని అన్ని రంగాలు నిర్వీర్యం అయిపోయాయని ఆయన ఆరోపించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా కొన్ని ప్రాంతాల్లో సర్వం కోల్పోయిన



ప్రజలు తిండి, నీరు లేక ఇబ్బందులు పడుతున్నా సైకో ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడం దారుణమని బడేటి చంటి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హెలికాప్టర్లో తప్ప నేల మీద ప్రయాణించని ముఖ్యమంత్రికి ప్రజల కష్టాలు ఏ విధంగా తెలుస్తాయని ఆయన ఎద్దేవా చేశారు. చేతకాని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సరైన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ఆయనకు తగిన గుణపాఠం చెబుతారని బడేటి చంటి స్పష్టం చేశారు. ఈ సభ అనంతరం డివిజన్లో మొక్కలు నాటి ప్రజలందరూ పర్యావరణాన్ని రక్షించాలి కోరిన బడేటి చంటి.ఈ సమావేశంలో 42వ డివిజన్ టిడిపి ఇన్చార్జ్ త్రిపర్ణ రాజేష్ కు ఏలూరు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షునిగా ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ మల్లెపు రాము, డివిజన్ ఇంచార్జ్ త్రిపర్ణ శ్రీదేవి రాజేష్, అర్నేపల్లి మధు, కడియాల విజయలక్ష్మి, శెట్టి సరిత మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు

## మహిళలను మహారాణులుగా తయారు చేయడమే టీడీపీ లక్ష్యం

- తెలుగు మహిళా అధికార ప్రతినిధి మైనేని ఇందిర



పామర్రు (చైతన్యరథం): మహిళలను మహారాణు లుగా తయారుచేసి అన్ని రంగాల్లో మహిళలను ముందుకు తీసుకెళ్లాలనే ఉన్నత ఆశయంతో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టో తీసుకొచ్చారని కృష్ణాజిల్లా తెలుగు మహిళ అధికార ప్రతినిధి మైనేని ఇందిర అన్నారు. బుధవారం తోట్ల వల్లూరు గ్రామ ఒకటో వార్డులో ఇంటింటికి వెళ్లి మహిళలకు నారా చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టో పెట్టినటువంటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి ఉచితంగా మూడు సిలిండర్లు, అమ్మకు వందనం కింద ప్రతి మహిళకి 15000 లు, 18 సంవత్సరాలు నిండిన పతి ఆడబిడ్డకి నెలకు 1500లు ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ కార్యదర్శులు చాట్ల పున్నమ్మ, చలసాని దివ్య, ఈడుపు గంటి లక్ష్మి, శ్రీ జుజ్జవరపు పద్మజ, పంచాయతీ వార్డు మెంబర్ గోలి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వ నిర్వాకంతో కేంద్ర నిధులు కోల్పోతున్న రాష్ట్రం



న్యూఢిల్లీ : రాష్ట్రంలోని జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ నిర్వాకం కారణంగా కేంద్రం నుండి రావాల్సిన నిధులు ఆగి పోతున్నాయి. రాష్ట్రంలో అమరావతి ప్రాంతంలో రోడ్ల అభివృద్ధికి కేంద్ర రహదారుల మౌలిక వసతుల నిధి (సీఆర్ఐఎఫ్) నుండి ఈ ఆర్థిక సంవత్సరంలో రావాల్సిన రూ. 354.97 కోట్ల నిధులు నిలిపివేసినట్లు కేంద్ర ఉపరితల రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ జైరామ్ గడ్కరీ బుధవారం రాజ్యసభలో తెలిపారు. ఈ విషయమై టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. సీఆర్ఐఎఫ్ నిధుల కింద ఆంధ్రప్రదేశ్‌కు 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 344.73 కోట్లు విడుదల చేశామని చెప్పారు. అయితే ఆ నిధుల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు (యుటిలిటీ సర్టిఫికెట్) సమర్పించ లేదన్నారు. అ కారణంతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఏపీకి రావాల్సిన రూ. 354.97 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయలేదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

## దేశం మార్పు కోరుకుంటోంది

- ఇండియా..ఎన్‌డిఏ..మేము ఏ కూటమిలో లేం..
- సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు..




కొల్హాపూర్ : కేంద్రంపై అవిశ్వాస తీర్మానం, ఢిల్లీ సర్వీసెస్ ఆర్డినెన్స్ బిల్లు.. దీంతో ఢిల్లీ రాజకీయాలు గరం గరంగా మారాయి. ఓ వైపు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. మరోవైపు విపక్షాల కూటమి ఇండియా.. ఎవరికి వారు పదునైన వ్యూహాలతో దూకుడు పెంచాయి. ఇప్పటివరకు ఎలాంటి కూటమిలో లేని బీఆర్ఎస్ సైతం కేంద్ర ప్రభుత్వం తీరుపై మొదటినుంచి వ్యతిరేక స్వరం వినిపిస్తోంది. ఈ మేరకు పార్లమెంట్ ఉభయ సభల్లో సైతం కేంద్ర ప్రభుత్వంపై దూకుడుగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో కేంద్రంపై అవిశ్వాస తీర్మానంపై అనుకూలంగా, ఢిల్లీ సర్వీసెస్ ఆర్డినెన్స్ బిల్లుకు వ్యతిరేకంగా విపక్షాలు చేస్తున్న ప్రయత్నాల మధ్య తెలంగాణ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) చీఫ్ కే చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ.. ప్రతిపక్ష కూటమి ఇండియా, బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్.. రెండింటితో లేదని పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ప్రకటించారు. బుధవారం మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో మీడియాతో మాట్లాడిన కేసీఆర్.. బీఆర్ఎస్ ఒక్కటే కాదని, తమకు భాగస్వాములు సైతం ఉన్నారంటూ పేర్కొన్నారు. మహా ప్రతిపక్ష కూటమి- ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ (ఇండియా), కాంగ్రెస్‌పై తెలంగాణ సీఎం పలు సంచలన వ్యాఖ్యలు చేశారు.. "ఏమిటీ ఈ ఇండియా.. వారు (కాంగ్రెస్) దేశాన్ని 50 ఏళ్లకు పైగా పాలించారు.. దేశంలో ఎటువంటి మార్పు తీసుకురాలేకపోయారు. దేశం మార్పు కోసం పిలుపునిస్తోంది.." అంటూ కేసీఆర్ పేర్కొన్నారు.

### ఇరు పక్షాల వైఖరిపై ఆగ్రహించి,

# అలిగిన లోక్‌సభ స్పీకర్

- సభ్యుల ప్రవర్తన మారే వరకు ఇక సభకు రాబోనని హెచ్చరిక -

న్యూఢిల్లీ: లోక్‌సభలో అధికార, ప్రతిపక్ష సభ్యులు వ్యవహరిస్తున్న తీరుపై సభాపతి ఓం బిర్లా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికార, ప్రతిపక్ష సభ్యుల తీరుతో కలత చెందిన ఆయన సభ పజావుగా సాగే వరకు తాను సభకు రాబోనని చెప్పినట్లు తెలుస్తోంది. సభా గౌరవానికి అనుగుణంగా సభ్యులు ప్రవర్తించే వరకు తాను సభకు హాజరుకాబోనని చెప్పినట్లు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. దీనికి అనుగుణంగానే ఆయన బుధవారం సభాధ్యక్ష స్థానంలో కనిపించలేదు. మణిపూర్ అంశంపై లోక్‌సభ అట్టుడుకుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో స్పీకర్ సభకు హాజరు కాకపోవటం ఆయన తీవ్రంగా కలత చెందారనే విషయాన్ని ధృవీకరిస్తోంది. ఢిల్లీలోని అధికారుల నియామకాలు, బదిలీలపై కేంద్ర ప్రభుత్వ నియంత్రణ కోసం తెచ్చిన జాతీయ రాజధాని ప్రాంత ప్రభుత్వ బిల్లు - 2023ను మంగళవారం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. బిల్లుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతుండగా ప్రతిపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించి, వాటిని స్పీకర్ స్థానం ముందు పడేలా విసిరేశారు. అటు అధికార పక్ష సభ్యులు కూడా ఎదురుదాడి చేస్తూ గట్టిగా నినాదాలు చేశారు. ఈ పరిణామాలతో తీవ్ర అసంతృప్తికి గురైన స్పీకర్ బుధవారం నాటి సమావేశాలకు హాజరు కాలేదు. సభా మర్యాదకు స్పీకర్ అత్యంత ప్రాధాన్యత ఇస్తారని, సభ్యులు కూడా దానిని పాటించాలని స్పీకర్ భావిస్తారని ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. సభా గౌరవానికి అనుగుణంగా సభ్యుల ప్రవర్తన మారే వరకు తాను సభకు హాజరు కాబోనని స్పీకర్ చెప్పినట్లు కూడా ఆ వర్గాలు చెప్పాయి. లోక్ సభ కార్యకలాపాలను బుధవారం బీజేపీ ఎంపీ కిరీట్ సోలంకి నిర్వహించగా, మణిపూర్ అంశంపై ప్రధాని మోదీ ప్రకటన చేయాలంటూ ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల ఆందోళన మధ్యే కొంతసేపు ప్రశ్నోత్తరాల కార్యక్రమం కొనసాగించి, సభను మధ్యాహ్నం 2 గంటకు వాయిదా వేశారు. తరువాత కూడా పరిస్థితిలో మార్పు లేకపోవటంతో సభను గురువారానికి వాయిదా వేశారు. వాస్తవానికి బుధవారం ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుపై చర్చ జరగాల్సి ఉంది. అయితే వాయిదాల కారణంగా వీలు పడలేదు. ఇదిలావుండగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు లోక్‌సభలో ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై చర్చ ఈ నెల 8 నుంచి ప్రారంభమవుతుంది. 10వ తేదీన మోదీ సమాధానం చెబుతారు.

**సభకు హాజరు కావాలని ప్రధానికి ఆదేశాలు ఇవ్వలేను: రాజ్యసభ చైర్మన్**

మణిపూర్ అంశంపై బుధవారం కూడా రాజ్యసభలో రగడ కొనసాగింది. అ అంశంపై చర్చించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. మణిపూర్ అంశంపై చర్చించాలని సుమారు 60 వంది



ప్రతిపక్ష సభ్యులు నోటీసులు ఇచ్చారు. రూల్ 267 కింద చర్చించాలని డిమాండ్ చేశారు. కానీ ఆ నోటీసులను చైర్మెన్ జగదీప్ ధన్‌ఖడ్ తిరస్కరించారు. ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు చైర్మన్ మొగ్గుచూపారు. అయితే రాజ్యసభ విపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే మాట్లాడుతూ సభకు ప్రధాని వచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని చైర్మన్‌ను కోరారు. దీనిపై చైర్మన్ ధన్‌ఖడ్ మాట్లాడుతూ.. అలాంటి ఆదేశాల్ని తాను ఆదేశాలు ఇవ్వడం కుదరదని, అది తాను చేయలేనని చెప్పారు. తమ నోటీసుల్ని చైర్మెన్ తిరస్కరించడంతో.. విపక్ష ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేశారు. రూల్ 267 కింద మణిపూర్ అంశంపై చర్చ చేపట్టాలని 58 నోటీసులు తనకు అందినట్లు ధన్‌ఖడ్ తెలిపారు. ఆ నోటీసుల్ని ఆమోదించడం లేదన్నారు.

## మణిపూర్ నుంచి ఇద్దరు మహిళల్ని రాజ్యసభకు నామినేట్ చేయండి

- ప్రెసిడెంట్ ముర్మును కోరిన ఇండియా కూటమి



ఢిల్లీ :ప్రస్తుతం పార్లమెంట్‌లో జరుగుతున్న వర్షాకాల సమావేశంలో కూడా మణిపూర్ అంశాన్ని విపక్ష పార్టీలు లెవనెత్తడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. మణిపూర్ అంశంపై ప్రధాని మాట్లాడాలని విపక్ష కూటమి అయిన ఇండియా డిమాండ్ చేసింది. అమిత్ షా మాట్లాడుతారని బీజేపీ పార్టీ చెప్పినప్పటికీ విపక్షాలు వెనక్కి తగ్గలేదు. ఈ నేపథ్యంలో అవిశ్వాస తీర్మానం పెట్టిన సంగతి కూడా తెలిసిందే. దీంతో ఈ అంశంపై ఆగస్టు 10 ప్రధాని మోదీ మాట్లాడనున్నారు. ఆయన ఏం మాట్లడనున్నారో అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉండగా ఇండియా కూటమి సభ్యులు మరో నిర్ణయం తీసుకున్నారు. మణిపుర్ నుంచి ఇద్దరు మహిళలను రాజ్యసభకు నామినేట్ చేయాలని కోరారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల మణిపుర్ పర్యటనకు వెళ్లొచ్చిన 21 మంది ఇండియా కూటమి సభ్యులు బుధవారం రోజున రాష్ట్రపతి ముర్మును కలిశారు. ప్రస్తుతం మణిపుర్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనల సమస్యలు పరిష్కరించాలని ఇందుకోసం చొరవ తీసుకోవాలని ఆమెను కోరారు. అలాగే మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లపై ప్రధాని మోదీ పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని అడగాలని కోరారు. మణిపూర్‌లో వేరు వేరు వర్గాలకు చెందిన ఇద్దరు మహిళలను రాజ్యసభ్యకు నామినేట్ చేయాలని రాష్ట్రపతికి సూచించామని.. ఈ చర్య మణిపుర్‌లో జరుగుతున్న అఘాయిత్యాలను సరిదిద్దేందుకు వీలుగా ఉంటుందని తృణముల్ కాంగ్రెస్ సభ్యురాలు సుస్మితా దేవ్ తెలిపారు. ఇక రాష్ట్రపతిని కలిసిన వారిలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గె, ఎన్సీపీ అధికనేత పవార్ తదితరులు ఉన్నారు.

## మత ఘర్షణలు మా వరకు వస్తాయనుకోలేదు

- గురుగ్రామ్‌వాసులు

న్యూఢిల్లీ : హర్యానాలోని నుహ్ జిల్లాలో సోమవారం నుంచి ఘర్షణలు జరుగుతున్నాయి. జిల్లాలోని దేవాలయాలన్నిటినీ సందర్శిస్తూ జరిగే జలాభిషేక యాత్రపై దుండగులు దాడి చేయడంతో గృహ దహనాలు, రాళ్లు రువ్వడం వంటి దారుణాలు జరిగాయి. గో రక్షకుడు మోను మానేసర్ ఈ యాత్రలో పాల్గొంటారని వదంతులు రావడంతో ఈ ఘర్షణలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. అయితే తాను ఈ యాత్రలో పాల్గొనలేదని మోను వెల్లడించారు. గురుగ్రామ్‌లోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ నాయకులు మాట్లా డుతూ, తాము తమ సొసైటీల వద్ద భద్రత ను కట్టుదిట్టం చేసుకున్నామని చెప్పారు. అయితే మార్కెట్లు మూసివేయడం వల్ల నిత్యావసర వస్తువుల కోసం తాము ఇబ్బం దులు పడుతున్నామని చెప్పారు.

సోమవారం నుంచి వాటర్ ట్యాంకర్లు రాకపో వడం వల్ల నీటికి చాలా ఇబ్బందిగా ఉందన్నారు. మత ఘర్షణల వల్ల చాలా మంది ట్యాంకర్ డ్రైవర్లు ఈ పట్టణం నుంచి వెళ్లిపోయారని చెప్పారు.

## కూనో నేషల్ పార్కులో మరో చిరుత మృతి

- ఆరు నెలల్లో తొమ్మిదో ఘటన

మధ్యప్రదేశ్ : ఇటీవల మధ్యప్రదేశ్‌లోని కూనో జాతీయ పార్కులోకి చిరుతలను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే వాటిని తీసుకొచ్చినప్పటి నుంచి ఒక్కొక్కటి మరణిస్తూ వస్తున్నాయి. ఇప్పుడు తాజాగా మరో చిరుత చనిపోవడం కలకలం రేపుతోంది. బుధవారం ఉదయం ధాత్రి అనే ఆడ చిరుత మృతి చెందింది. ఈ విషయాన్ని కూనో జాతీయ పార్క్ అధికారులు వెల్లడించారు. అయితే అ చితా మరణానికి గల కారణం ఇంకా తెలియదని చెప్పారు. ప్రస్తుతం దాన్ని పోస్టు మార్టంకు పంపించామని.. రిపోర్టు వచ్చాక అ చిరుత మరణం వెనుక గల అసలు కారణాలు బయటికి వస్తాయని పేర్కొన్నారు. మరో విషయం ఏంటంటే ఇప్పటివరకు ఆరు నెలల వ్యవధిలో మొత్తం తొమ్మిది చిరుతాలు చనిపోయాయి. ఇదిలా ఉండగా ప్రాజెక్టు చీతాలో భాగంగా నమీబియా, దక్షిణాఫ్రికా నుంచి రెండు దశల్లో మొత్తం 20 చీతాలను భారత్‌కు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. సింహాలు, పులులు సంచరిస్తున్న స్థాయిలో చిరుతలు కూడా అలాగే తిరగాలని.. వాటి సంతానం వృద్ధి చెందాలనేది ప్రాజెక్టు చీతా ముఖ్య ఉద్దేశం. ఆ చిరుతాలను కూనో నేషనల్ పార్క్‌కు తీసుకొచ్చిన తర్వాత అవి భారత వాతావరణ పరిస్థితులకు



అలవాటు పడాల్సి ఉంటుంది. ఇందుకోసం అధికారులు వాటిని నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఆ పార్కులో ఉన్న మొత్తం చిరుతాలను బహిరంగ ప్రదేశాల్లోకి విడిచిపెట్టాలని ప్రణాళికలు వేశారు. మరో విషయం ఏంటంటే అన్ని చిరుతాల కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వాటికి ప్రత్యేకంగా రేడియో-కాలర్స్‌ను అమర్చారు. అయితే వాటిని బహిరంగ ప్రదేశాల్లో విడిచిపెట్టేలోపే.. ఇలా ఒక్కొక్కటి మరణిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. వాటికి అమర్చిన రేడియో కాలర్ వల్లే ప్రాణాలు కోల్పోతున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. అందుకోసమే ఆరు చిరుతాలకు రేడియో కాలర్లు తొలగించేశారు.

వాస్తవానికి చితాల కదలికలు పసిగట్టడం కోసం వాటి మెదడుకు రెడియో కాలర్లను అమర్చారు. కానీ వాటివల్ల చిరుతాలను గాయాలైనట్లు అధికారులు గుర్తించారు. ఇక నుంచి వాటి కదలికలను గుర్తించేదుకు రేడియో కాలర్ బదులుగా డ్రోన్‌లను ఉపయోగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



## క్రూయిజ్ షిప్‌లో అదృశ్యమైన మహిళ సముద్రంలో దూకేసింది

**- సీసీ టీవీ ఫుటేజ్‌లో నిర్ధారణ**

సింగపూర్: ఈ వారం క్రూయిజ్ షిప్ నుండి సింగపూర్ జలసంధిలో పడిపోయిన 64 ఏళ్ల భారతీయ మహిళ మరణించిందని ఆమె కుమారుడు సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. సింగపూర్ మారిటైమ్ బోర్డు, పోర్ట్ అథారిటీ ఆఫ్ సింగపూర్ సంయుక్తంగా ఆమె మృత దేహం కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. తన భర్త జాకేష్ సహానీతో కలిసి రాయల్ కరీబియన్ క్రూయిజ్ షిప్‌లో ప్రయాణిస్తున్న రీటా సహానీ సింగపూర్ జలసంధిలో పడిపోయింది. క్రూయిజ్ లైనర్ సీసీ టీవీ ఫుటేజీలో రీటా సహానీ సింగపూర్ జలసంధిలో పడిపోయిన ఫుటేజీని తమకు చూపించారని ఆమె కుమారుడు చెప్పారు. ఆ ఫుటేజ్‌తో దురదృష్టవశాత్తు మా అమ్మ చనిపోయిందని మాకు తెలిసిందని బాధితురాలి కుమారుడు అపూర్వ్ సహాని ట్విట్టర్‌లో పోస్ట్ చేశాడు. ది స్ట్రెయిట్స్ టైమ్స్ ప్రకారం, సముద్రంలో రీటా మృతదేహాన్ని వెతకడానికి రెండు పెట్రోలింగ్ విమానాలను మోహరించారు. అదనంగా 22 వాణిజ్య నౌకలు కూడా వెతుకులాటలో ఉన్నాయి. ఇదిలా ఉండగా, సింగపూర్‌లోని భారత హైకమిషన్.. ఈ సమస్యను పరిష్కరించడానికి సహానీ కుటుంబంతో పాటు సింగపూర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు ట్వీట్ చేసింది.

## జపాన్‌లో టైఫూన్ బీభత్సం



టోక్యో: నైరుతి జపాన్‌లోని ఒకినావా, ఇతర ద్వీపాలను బుధవారం శక్తివంతమైన టైఫూన్ అతలాకుతలం చేసింది. వందలాది దేశీయ, అంతర్జాతీయ విమానాలు రద్దయ్యాయి. బస్సులు, లైట్ రైల్ ట్రాన్సిట్ సిస్టమ్‌లు, దీవులను కలిపే ఫెర్రీలతో సహా ప్రజా రవాణా నిలిపివేశారు. దాదాపు 2 లక్షల గృహాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దాదాపు 160 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. గాలులు, వర్షాల తాకిడికి వందలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఈశాన్య ఒకినావాలోని ఒగిమి గ్రామంలో గ్యారేజీ కూలి ఒక వ్యక్తి మృతి చెందాడు. పలువురు గాయపడ్డారు. ఒకినావా ప్రాంతంలో 20 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

## ఉక్రేనియన్ మహిళా ఖైదీలపై లైంగిక వేధింపులు

కీవ్: ఉక్రేనియన్ ఖైదీలపై రష్యా సైనికులు లైంగిక వేధింపులకు పాల్పడటంతో పాటు తీవ్రంగా హింసించారని బుధవారం వెల్లడైంది. రష్యా ఆక్రమిత దక్షిణ ఉక్రెయిన్‌లోని తాత్కాలిక నిర్బంధ కేంద్రాల్లో యుక్రేనియన్ ఖైదీలను హింసించడంతోపాటు మహిళా ఖైదీలను లైంగికంగా వేధించారని అంతర్జాతీయ నిపుణుల బృందం వెల్లడించింది. అంతర్జాతీయ మానవతా న్యాయ సంస్థ (గ్లోబల్ రైట్స్ కంప్లయన్స్) ఏర్పాటు చేసిన మొబైల్ జస్టిస్ టీమ్ విడుదల చేసిన నివేదికలో రష్యా సైనికుల అగడాలను బయటపెట్టారు. బ్రిటన్, యూరోపియన్ యూనియన్, యునైటెడ్ స్టేట్స్ సమకూర్చిన నిధులతో మొబైల్ జస్టిస్ టీమ్ ఖేర్సన్ ప్రాంతంలోని 35 ప్రాంతాల్లో 320 మంది సాక్షులను విచారించింది. రష్యన్ గార్డులు తమను లైంగికంగా వేధించారని బాధితులు చెప్పారు. యుక్రేనియన్ ఖైదీలకు కరెంట్ షాక్‌లు ఇచ్చి ఊపిరాడకుండా చేశారని నివేదిక తెలిపింది. విచారించే సమయంలో తరచూ కరెంట్ షాక్‌లు ఇచ్చారని, ఓ మహిళా ఖైదీపై అత్యాచారం కూడా చేశారని నివేదిక పేర్కొంది.

# మాస్కోపై ఉక్రెయిన్ మరో దాడి

కీవ్: ఉక్రెయిన్ సేనలు మాస్కోపై డ్రోన్లతో మరోసారి దాడులకు పాల్పడ్డాయి. మాస్కోతో పాటు పరిసర ప్రాంతాలలో డ్రోన్లతో ఉక్రెయిన్ దాడి చేసిందని రష్యా ఆరోపించింది. అందులో ఒక డ్రోన్ తమ భూభాగంలో ఒక భవనాన్ని ఢీకొట్టిందని తెలిపింది. మాస్కో వెలుపల రెండు డ్రోన్లను కూల్చివేశామని మరొక దాని సిగ్నల్ కట్ చేసామని రష్యా మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఆదివారం ఉక్రెయిన్ జరిపిన దాడిలో దెబ్బతిన్న భవనాన్నే మరోసారి ఒక డ్రోన్ ఢీకొట్టిందని మాస్కో మేయర్ సెర్గీ తెలిపారు . క్రెమ్లిన్‌కు 3.2 కిలోమీటర్ల దూరంలో ఉండే ఆ భవనంలోనే అనేక ప్రభుత్వ శాఖలకు చెందిన కార్యాలయాలు ఉన్నాయని వివరించారు. దాడిలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని వెల్లడించారు. ఈ నేపథ్యంలో యుద్ధం అంటే ఏమిటో రష్యాకి త్వరలోనే రుచి చూపిస్తామని, యుద్ధానికి ప్రధాన కారకులు ఉన్న చోటుకు త్వరలోనే చేరుకుంటామని ఉక్రెయిన్ అధ్యక్షుడి సలహాదారు చేసిన ఒక ట్వీట్ ఆసక్తి రేపుతోంది. నల్ల సముద్రంలోని రెండు యుద్ధ నౌకల పైన డ్రోన్లతో దాడికి ఉక్రెయిన్ బలగాలు ప్రయత్నించగా, ఆ డ్రోన్లను నిర్వీర్యం చేశామని రష్యా సైన్యం తెలిపింది, ఎక్కువ ఎత్తు నుండి వచ్చే బాలిస్టిక్ క్షిపణులను సులభంగా గుర్తించగలిగే వ్యవస్థ రష్యాకు ఉన్నా, తక్కువ ఎత్తులో నెమ్మదిగా వచ్చే డ్రోన్లను పట్టుకోవడం వారికి కొంత కష్టంగానే మారింది. కొద్ది రోజుల క్రితమే ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ సొంత నగరమైన క్రివ్యిరిహ్‌పై రష్యా బాంబుల వర్షం కురిపించింది. ఉక్రెయిన్ ఎదురుదాడులను నిర్వీర్యం చేసే క్రమంలోనే.. ఈ క్షిపణి దాడులు చేసింది. ఈ దాడిలో పదేళ్ల బాలికతో పాటు మొత్తం ఆరుగురు మృతి చెందగా.. 75 మంది గాయపడ్డారు. ఈ ఘటనలో ఒక అపార్ట్‌మెంట్‌తో పాటు ఓ యూనివర్సిటీ భవనం తీవ్రంగా దెబ్బతింది. రష్యా చేసిన ఈ దాడులపై ఉక్రెయిన్ అంతరంగిక మంత్రి



తీవ్రంగా మండిపడ్డారు. పౌర నివాసాలపై దాడి చేయకూడదనే సాంప్రదాయం ఉన్నప్పటికీ.. రష్యా దాన్ని ఉల్లంఘించిందని, అపార్ట్‌మెంట్లపై విరుచుకుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. రష్యా వాదన మాత్రం మరోలా ఉంది. తాము కేవలం ఉక్రెయిన్ సైనిక స్థావరాలపైనే దాడులు చేస్తున్నట్టు రష్యా తెలిపింది. కాగా.. ఉక్రెయిన్‌లో రష్యా ఆక్రమించిన భూభాగాల్ని తిరిగి పొందేందుకు ఉక్రెయిన్ ఇటీవల తన దాడుల్ని ఉధృతం చేసింది. నాటో కూటమి ఇచ్చిన ఆధునిక ఆయుధాలతో రష్యాపై విరుచుకుపడుతోంది.. యుద్ధం రష్యా వైపుకు వస్తోంది అంటూ జెలెన్‌స్కీ ఇచ్చిన ప్రకటన తరువాత వాతావరణం మరింత వేడెక్కింది.

## చైనాను ముంచేస్తున్న భారీ వర్షాలు



బీజింగ్: చైనా రాజధాని బీజింగ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వరదలు పోటెత్తాయి. ఈ వరదల్లో ఇప్పటివరకు 20 మంది మరణించగా, 30 మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఇక భారీ వర్షాల కారణంగా రైల్వే స్టేషన్లను మూసివేయాల్సి వచ్చింది.

స్టేషన్లలో చిక్కుకుపోయిన రైల్వే ప్రయాణికులకు పాఠశాలల్లో ఆశ్రయం కల్పించారు. బీజింగ్, పరిసర ప్రాంతాల్లో శనివారం ప్రారంభమైన భారీ వర్షం ఏకధాటిగా సుమారు 40 గంటల పాటు కొనసాగింది. భారీ వర్షాల కారణంగా పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. రాజధాని బీజింగ్‌లో రోడ్లన్నీ కాలువల్లా కనిపిస్తున్నాయి.

వర్షాల కారణంగా ఇప్పటివరకు 20 మంది మరణించగా, 30 మంది గల్లంతయినట్లుగా తెలుస్తోంది. బీజింగ్ జిల్లాలోని మెంటౌగౌలోని రైల్వే స్టేషన్‌లో చిక్కుకున్న వ్యక్తులను బయటకు తీసుకొచ్చేందుకు 26 మంది సైనికులు, నాలుగు హెలికాప్టర్లతో కూడిన సైనిక బృందాన్ని రంగంలోకి దింపారు. బీజింగ్‌లోని ఫాంగ్‌షాన్, మెంటౌగౌతో సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి.

## హిందీలో మాట్లాడినందుకు ఉద్యోగమే పోయింది



న్యూయార్క్: అతను ఓ ఇంజనీర్ చాలా సంవత్సరాల క్రితమే అమెరికాకు వెళ్లి స్థిరపడ్డారు. ఓ కంపెనీలో ఇంజనీర్‌గా తన సేవలు అందించారు. అందుకూ ఆ సంస్థ ఆ వ్యక్తికి బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు కూడా ఇచ్చిది. భారత్‌లో ఉంటున్న తన బావతో వీడియో కాల్ హిందీలో మాట్లాడాడు అందుకని ఆ వ్యక్తిని ఆ కంపెనీ ఉద్యోగం నుంచి తొలగించింది. దీంతో ఆయన నిరుద్యోగిగా మారాడు. ఈ ఘటన అక్టోబర్‌లో జరగ్గా ఆ వ్యక్తి తాజాగా కోర్టుకు ఎక్కడంతో ఈ సంఘటన బయటకి వచ్చింది. భారత్ సంతతికి చెందిన అనిల్ వర్షిణే తన భార్యతో కలిసి 1968లో అమెరికాకు వలస వెళ్లారు. అక్కడే ఇంజనీర్‌గా స్థిరపడ్డారు. అనిల్ భార్యకు కూడా 1989లో నాసాలో ఇంజనీర్ గా సేవలందించారు. ప్రస్తుతం 78 ఏళ్ల వయస్సు ఉన్న అనిల్ హంట్స్‌విల్‌లోని పార్సన్స్ కార్పొరేషన్ అనే సంస్థలో చాలా ఏళ్లుగా ఇంజనీర్‌గా పని చేస్తున్నారు.

# భారతీయులకు షెంజెన్ వీసా దరఖాస్తులు నిలిపివేత

**- స్విట్జర్లాండ్ నిర్ణయం -**




న్యూఢిల్లీ: స్విట్జర్లాండ్ వెళ్లాలనుకునేవారినుద్దేశించి భారత్‌లోని స్విట్జర్లాండ్ ఎంబసీ కీలక ప్రకటన చేసింది. భారతీయులకు షెంజెన్ వీసా దరఖాస్తులను నిలిపివేస్తున్నట్టు తెలిపింది. పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్లు భారీగా పెరిగిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. ప్రస్తుతం స్విస్ ఎంబసీల్లో సిబ్బంది కొరత ఉందని... ఆ కారణంగా దరఖాస్తుల ప్రాసెసింగ్‌లో ఆలస్యమవుతోందని చెప్పారు. కేవలం భారతీయులకే కాకుండా చైనా పర్యాటకులకు ఈ షెంజెన్ వీసా దరఖాస్తులను తాత్కాలికంగా నిలిపివేసినట్లు... స్విట్జర్లాండ్ అధికారులు తెలిపారు.

ఈ పరిణామంపై స్విట్జర్లాండ్ విదేశీ వ్యవహారాల శాఖ కూడా స్పందించింది. ప్రస్తుతం తాము ప్రాసెస్ చేస్తున్న దరఖాస్తుల్లో 94 శాతం 2019 నాటివేనని తెలిపింది. ఇతర షెంజెన్ దేశాల్లోనూ ఇలాంటి పరిస్థితే ఉందని పేర్కొంది. దీంతో ఆయా దేశాలు 2019 నుంచి తమ వీసా సామర్థ్యాన్ని పునరుద్ధరించలేకపోతున్నాయి' అని ఓ ప్రకటనలో వెల్లడించింది. 27 ఐరోపా దేశాల సమాఖ్యను షెంజెన్ అంటారు. ఈ దేశాల మధ్య 90 రోజుల వరకు ఆయా దేశాల్లో పర్యటించేందుకు వీలుగా షెంజెన్ వీసాను జారీ చేస్తారు. ఏదైనా షెంజెన్ దేశం ఈ వీసాను జారీ చేస్తే... దానిపై ఇతర షెంజెన్ దేశాల్లో పర్యటించేందుకు కూడా అనుమతి ఉంటుంది.


సీమ
రైతాంగానికి
పట్టిన శని
టిడిపి కట్టిన తెలుగు గంగ, హంద్రీ-నీవా,
గాలేరు-నగరి, సోమశిల, స్వర్ణముఖి,
పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి
సీమకు వరాల ప్రాజెక్టులు అయ్యాయి.
సీమకు నువ్వేమి
చేసావ్ జగన్ రెడ్డి?